గురువారం 13, ఫిబ్రవరి 2025
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



రతనాల సీమ సాధనే సీఎం చంద్రబాబు లక్ష్యం

12

# ‘సూపర్ సిక్స్’కు సన్నద్ధం

- ఈ ఏడాదినుంచే అమలుకు శ్రీకారం
- బడ్జెట్ ప్రతిపాదనలపై సీఎం సమీక్ష



2

2025-26 వార్షిక బడ్జెట్‌పై కసరత్తు మొదలైంది. ఉభయ సభల్లో ఈనెల 28న బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. 24నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానుండటంతో వార్షిక బడ్జెట్‌పై సీఎం చంద్రబాబు బుధవారం ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాదినుంచే ‘సూపర్ సిక్స్’ పథకాలు అమలు చేయనున్న నేపథ్యంలో.. బడ్జెట్‌లో అందుకు తగ్గ కేటాయింపులపై కీలకంగా చర్చించారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల అమలుకు ప్రభుత్వం ఈ ఏడాది నుంచే శ్రీకారం చుట్టనుంది.



2

## ఏపీకి సిఫీ టెక్నాలజీ..

- రాష్ట్రాభివృద్ధికి సహకరించండి..
- పెట్టుబడులతో రావాలంటూ సిఫీకి లోకేష్ ఆహ్వానం
- లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సిఫీ ఎండీ
- ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత



## ‘మా భూములు మాకు ఇప్పించండి’

- సమస్యలపై అర్జీలు సమర్పించిన బాధితులు
- సానుకూలంగా పరిష్కరిస్తామన్న ప్రతినిధులు
- అర్జీలు స్వీకరించిన నేతలు పల్లా, కొల్లు, బొరగం

5

# జీవనశైలితోనే ఆరోగ్యం

- ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి
- ప్రజారోగ్యానికి కూటమి అత్యంత ప్రాధాన్యం
- ఆరోగ్యాంధ్ర సాధనకు ప్రత్యేక కార్యక్రమాలు
- త్వరలో.. ప్రజలకు డిజిటల్ హెల్త్ కార్డులు
- పేదలకు మెరుగైన వైద్యం కోసమే ‘ఎయిమ్స్’
- వైద్య రంగంలో కిమ్స్‌దీ తిరుగులేని పాత్ర..
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కితాబు
- గుంటూరులో కిమ్స్ శిఖర ఆస్పత్రి ప్రారంభించిన సీఎం



3

రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని, హెల్తీ, వెల్తీ, హ్యాపీ సమాజ నిర్మాణం నినాదంతో స్వర్ణాంధ్ర సాధన దిశగా అడుగులేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గత పాలకుల నిర్వాకంతో రాష్ట్రం అన్నిరంగాల్లో వెనకబడిందని, ముఖ్యంగా వైద్యరంగం కుదేలైందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు పేదలకు మెరుగైన ఉచిత వైద్యం అందించే దిశగా కసరత్తు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. గుంటూరులో కిమ్స్ శిఖర ఆస్పత్రి ప్రారంభోత్సవానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



## హామీ నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

- అచ్చెన్న కృషితో అనూషకు ఉద్యోగం

6

## జగన్‌రెడ్డికి 2.0 పిచ్చి!

- ప్రజలు విసిరికొట్టినా జ్ఞానోదయం కలగడం లేదు
- 1.0లో ప్రజలను ఇబ్బంది పెట్టామన్న పశ్చాత్తాపమూ లేదు
- ప్రతిపక్ష హోదా దక్కకున్నా.. తిరిగి అధికారంపై యావ
- జగన్ వైఖరిపై ధ్వజమెత్తిన వ్యవసాయ మంత్రి అచ్చెన్న



5



4

## నిలువనీడ పీకేశారు..!

- గృహనిర్మాణ లబ్దిదారులను వైసీపీ నిలువునా ముంచింది
- రూ.2378 కోట్ల కేంద్ర నిధులను మురగబెట్టారు..
- రూ.3598 కోట్ల నిధులను దారి మళ్లించారు...
- వైసీపీ గృహ నిర్మాణ విధానంపై మంత్రి కొలుసు ధ్వజం

చైతన్యరథం

# 'సూపర్ సిక్స్'కు సన్నద్ధం!

- ఈ ఏడాదినుంచే అమలుకు శ్రీకారం
- బడ్జెట్ ప్రతిపాదనలపై సీఎం సమీక్ష




అమరావతి (చైతన్య రథం): ఉభయ సభల్లో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఈనెల 28న ప్రవేశ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. 24నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానుండటంతో వార్షిక బడ్జెట్‌పై సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఇతర ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఏడాదినుంచి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని ఇప్పటికే ప్రకటించినందున బడ్జెట్‌లో అందుకు తగ్గ కేటాయింపులపై కీలకంగా చర్చించినట్టు తెలుస్తోంది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల అమలుకు ఈ ఏడాది నుంచే శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అటు పథకాలు, ఇటు అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ బడ్జెట్ కేటాయింపులు చేయడం సర్కారుకు సవాల్‌గా మారింది. సవాళ్లను అధిగమించాల్సిన అంశాలపై అధికారులకు సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశంలో దిశానిర్దేశం చేసినట్టు తెలుస్తోంది.

కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తొలిసారి పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న విషయం తెలిసిందే. 2024-25 సంవత్సరానికి రూ.2.94 లక్షల కోట్లతో 5 నెలల కాలానికిగాను నవంబర్‌లో కూటమి ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఈనెల 24నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతుంటే.. 28 సభ ముందుకు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్‌ను తేనున్నారు. గత ప్రభుత్వ విధ్వంస విధానాలతో ఆర్థిక ఆరోగ్యసూచిలో రాష్ట్రం అట్టడుగు చేరిన నేమథ్యం.. భవిష్యత్ ఆదాయాలను కూడా గత ప్రభుత్వం వాడేసిన వైనం.. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌పై నిధులు ఖర్చు చేయకపోవడంతో తలెత్తిన ప్రతికూల పరిస్థితులు.. ఇవన్నీ కూటమి సర్కారుకు సవాళ్లే. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ఉచిత ఇసుకవంటి పాలసీతో ప్రభుత్వం ఆదాయాన్ని వదులుకుంది. అధికారంలోకి వచ్చిన మొదటినెల నుంచే పింఛన్లను రూ.4వేలకు పెంచారు. ఒక్క పింఛన్లపైనే సరాసరి నెలకు రూ.2720 కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తోంది. అలాగే సంక్షేమ పథకాల్లో భాగంగా దీపం -2, అన్న క్యాంటీన్లు వంటి పథకాలూ ప్రారంభమయ్యాయి. పైగా ఈ ఏడాది నుంచే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. తల్లికి వందనం, అన్నదాత, ఉచిత బస్సు వంటి పథకాలకు ఈ ఏడాది నుంచి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. ఈ నేపథ్యంలో బడ్జెట్ కూర్పు కూటమి ప్రభుత్వానికి పెను సవాల్‌గానే పరిణమిస్తోంది. అటు పథకాలు, ఇటు అభివృద్ధి కార్యక్రమాలను బ్యాలెన్స్ చేయాల్సిన పరిస్థితి ఉంది.

పోలవరం, అమరావతి వంటి ప్రాజెక్టులకు కేంద్రసాయంతో కొంత ఊరట లభించినా.. రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల నేపథ్యంలో ప్రత్యేక సాయం అందించాలని 16వ ఆర్థిక సంఘాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. సంక్షేమం ఇస్తూ...అభివృద్ధి పనులను కొనసాగిస్తామంటున్న ప్రభుత్వం.. బడ్జెట్ కూర్పుపై విస్తృత కసరత్తు చేస్తోంది.

# గుడ్.. కీపిట్ అప్!

- జేఈఈ మెయిన్స్‌లో అంబేద్కర్ గురుకులాల విద్యార్థుల ప్రతిభ
- జేఈఈ అడ్వాన్స్‌కి అర్హత సాధించిన 110మంది విద్యార్థులు
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభినందనలు



అమరావతి (చైతన్య రథం): జేఈఈ మెయిన్స్‌లో పర్సంటైల్ సాధించి జేఈఈ అడ్వాన్స్‌కి అర్హత సాధించిన బీఆర్ అంబేద్కర్ గురుకులాల విద్యార్థులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభినందనలు తెలిపారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు, ఎన్టీఆర్ జిల్లా ఈడుపుగల్లు, గుంటూరు జిల్లా అడవి తక్కెళ్లపాడులోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ప్రత్యేకంగా విద్యార్థులకు జేఈఈకి ఉచితంగా ప్రభుత్వం శిక్షణిస్తోంది. ఈ మూడు పాఠశాల్లలో మొత్తం 190మంది విద్యార్థులు శిక్షణ పొందగా అందులో 110మంది అడ్వాన్స్‌కి అర్హత సాధించారు. 11మంది విద్యార్థులు 90శి పైగా పర్సంటైల్ సాధించారు. చినటేకూరు గురుకుల విద్యార్థి అడపాక నవీన్ 97.61శాతం పర్సంటైల్ సాధించి మొదటి స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ కష్టపడి చదివిన విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన అధ్యాపక సిబ్బందికి అభినందనలు తెలిపారు. వీరి స్ఫూర్తితో వచ్చే ఏడాది మరింత విద్యార్థులు జేఈఈ మెయిన్స్‌లో పర్సంటైల్ సాధించాలన్నారు. కూటమి ప్రభుత్వంలో కార్పోరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో విద్యాబోధన అందిస్తున్నామని, విద్యార్థులకు విద్యతోపాటు వారి ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, విద్యకు కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చైనా భరిస్తుందన్నారు. పేద పిల్లలు సమాజంలో ఉన్నతస్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి డోలా వ్యాఖ్యానించారు.

# రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

- పెట్టుబడులతో రావాలంటూ సిఫీకి లోకేష్ ఆహ్వానం
- లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సిఫీ ఎండీ
- ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని సిఫీ టెక్నాలజీస్ ఛైర్మెన్ అండ్ మ్యానేజింగ్ డైరెక్టర్ రాజు వేగేశ్నను విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఆహ్వానించారు. ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్‌ను సిఫీ టెక్నాలజీస్ ఛైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజు వేగేశ్న బుధవారం కలిసారు. ఈ సందర్భంగా రాజు వేగేశ్న మాట్లాడుతూ సిఫీ టెక్నాలజీస్ సంస్థ దేశంలో ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో ఒక్కటిగా ఉందని, దేశంలోని వివిధ నగరాల్లో ఉన్న అనేక కంపెనీలు, బ్యాంకులు సహా నార్త్ అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్ మరియు సింగపూర్‌లోని వివిధ కంపెనీలకు సిఫీ డేటా సర్వీసెస్ అందిస్తుందని మంత్రి లోకేష్‌కు వివరించారు. కంపెనీ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాల గురించి ఆయన లోకేష్‌తో చర్చించారు. విశాఖపట్నంలో మెగా డేటా సెంటర్ మరియు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటుపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రస్తుతమున్న అవకాశాలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సేవలు, కొత్తగా తీసుకొచ్చిన ఐటీ పాలసీల గురించి నారా లోకేష్ వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టు బడులు పెట్టేందుకు సిఫీ ఛైర్మెన్ రాజు వేగేశ్న సుముఖత వ్యక్తం చేశారు. ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డుతో చర్చించి తదుపరి ప్రణాళికలు సిద్ధం చెయ్యాలని సిఫీ ప్రతినిధులను లోకేష్ కోరారు.

## బర్డ్ ఫ్లూపై ఆందోళన వద్దు: అచ్చెన్న

అమరావతి (చైతన్య రథం): బర్డ్ ఫ్లూపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. బర్డ్ ఫ్లూ పూర్తిగా తగ్గుముఖం పట్టిందన్నారు. 40 లక్షలకు పైగా కోళ్లు చనిపోయినట్టు సోషల్ మీడియాలో వచ్చిన కథనాలు అవాస్తవమన్నారు. బర్డ్ ఫ్లూ వ్యాప్తిపై సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమీక్ష అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 10 కోట్ల కోళ్లుంటే 5.42 లక్షల కోళ్లు ఈ వ్యాధితో చనిపోయాయని తెలిపారు. ప్రభుత్వపరంగా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నామని, బర్డ్ ఫ్లూ పూర్తిగా తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి అచ్చెన్న ధైర్యం చెప్పారు.



## 17న కుంభమేళాకు మంత్రి లోకేష్

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ కుంభమేళాకు వెళ్తున్నారు. ఈనెల 17న సోమవారం ఉదయం ప్రయాగరాజ్‌కు చేరుకుంటారు. అక్కడ కుటుంబసమేతంగా మహా కుంభమేళాలో పుణ్య స్నానాలు ఆచరిస్తారు. అక్కడనుంచి సాయంత్రం 3.30 గంటలకు వారణాసి చేరుకొని కాశీ విశ్వేశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

# జీవనశైలితోనే ఆరోగ్యం

- ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి
- ప్రజారోగ్యానికి కూటమి అత్యంత ప్రాధాన్యం
- ఆరోగ్యాంధ్ర సాధనకు ప్రత్యేక కార్యక్రమాలు
- త్వరలో.. ప్రజలకు డిజిటల్ హెల్త్ కార్డులు
- పేదలకు మెరుగైన వైద్యం కోసమే 'ఎయిమ్స్'
- వైద్య రంగంలో కిమ్స్‌దీ తిరుగులేని పాత్ర..
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కితాబు
- గుంటూరులో కిమ్స్ శిఖర ఆస్పత్రి ప్రారంభించిన సీఎం



గుంటూరు(చైతన్య రథం):రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని, హెల్తీ, వెల్తీ, హ్యాపీ సమాజ నిర్మాణం నినాదంతో స్వర్ణాంధ్ర సాధన దిశగా అడుగులేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. గత పాలకుల నిర్వాకంతో రాష్ట్రం అన్నిరంగాల్లో వెనకబడిందని,ముఖ్యంగా వైద్య రంగం కుదేలైందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు పేదలకు మెరుగైన ఉచిత వైద్యం అందించే దిశగా కసరత్తు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. గుంటూరులో కిమ్స్ శిఖర ఆస్పత్రి ప్రారంభోత్సవానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... మంగళగిరి ఎయిమ్స్‌కు చుక్క నీరివ్వలేని వైసీపీ.. కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వర్ణాంధ్ర విజన్ 2047తో 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకుని ముందుకెళ్తున్నామని చంద్రబాబు వివరించారు.

## వైద్యరంగంలో కిమ్స్‌ది ప్రత్యేక స్థానం

'2000లో నెల్లూరులో నేను కిమ్స్‌ను ప్రారంభించాను. కిమ్స్ వ్యవస్థాపకులు బొల్లినేని భాస్కరరావు ఎదిగిన తీరు స్ఫూర్తి దాయకం. 25 ఏళ్లలో 5 వేల పడకలకు ఆసుపత్రులను విస్తరించారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక,మహారాష్ట్ర,కేరళలో కిమ్స్ సేవలు అందుతున్నాయి. నెల్లూరు, రాజమండ్రి, విశాఖ, శ్రీకాకుళం, ఒంగోలు, అనంతపురం, కర్నూలులో కిమ్స్ ఏర్పాటు చేశారు. అలాగే రూ.25వేల కోట్ల మార్కెట్ షేరు సాధించారు. చెప్పిన మాటలు చేసి చూపిస్తేనే విశ్వసనీయత వస్తుందనడానికి కిమ్స్ భాస్కరరావు నిలువెత్తు ఉదాహరణ. నేడు హెల్త్ కేర్‌లో దేశంలోనే కిమ్స్ మంచి చైన్‌గా తయారైంది. ఆస్పత్రిలో ప్రతి ఒక్కరికీ షేర్ ఇచ్చారు. 10 వేలమంది కిమ్స్‌లో పెట్టుబడులు పెట్టారు. సంస్థ బాగుండాలంటే అందులో పనిచేసే వ్యక్తుల భాగస్వామ్యం కూడా అవసరమే. తనతో పనిచేసే సిబ్బందిని కలుపుకుని ముందుకెళ్లబట్టే కిమ్స్ ప్రతిష్టాత్మకంగా మారింది. అధునాత సాంకేతికతో కార్డియాక్, ఆంకాలజీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ, అవయవ మార్పిడి సహా 25 సూపర్ స్పెషాలిటీ సేవలు అందిస్తున్నారు. మోకాలి మార్పిడి కోసం రోబోటిక్ సిస్టమ్ అందుబాటులోకి తెచ్చారు. అదనపు రేడియేషన్ ప్రమాదం లేకుండా మెడికల్ టెక్నాలజీ తెచ్చారు' అంటూ కిమ్స్ సేవలను చంద్రబాబు ప్రశంసించారు.

## ఆరోగ్యంపై అవగాహన పెరగాలి

'ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంపై అవగాహన పెరగాలి. జీవనశైలి మార్చుకోగలిగితే డాక్టర్ దగ్గరకు వెళ్లాల్సిన అవసరం ఉండదు.1985లో గుండె ఆపరేషన్ కోసం ఎన్టీఆర్ అమెరికా వెళ్లారు.అత్త బసవతారకం క్యాన్సర్‌తో చనిపోయారు. క్యాన్సర్ బాధితులకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో బసవతారకం పేరిట క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు చేశారు. నందమూరి బాలకృష్ణ బసవతారకం ఆస్పత్రిని సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. రాబోయే రోజుల్లో డేటా కూడా చాలా ముఖ్యంగా మారుతోంది. మన దగ్గర ఎన్ని కోట్లు ఉన్నాయన్నదికాదు, ఎంత డేటా ఉందనేది ముఖ్యం. దేశంలో ఎవరి దగ్గరాలేని డేటా కిమ్స్ దగ్గరుంది. రాబోయే రోజుల్లో డేటానే ప్రపంచాన్ని ఏలబోతోంది. భవిష్యత్‌లో వైద్యరంగంలో డేటా కింగ్‌గా కిమ్స్ భాస్కరరావు మారబోతున్నారు.భారతీయులు అన్నిరంగాల్లో అద్భుతాలు సృష్టించబోతున్నారు. ఆయుష్మాన్ భారత్‌లో మేము భాగస్వాములమయ్యాము. రోగులకు డిజిటల్ హెల్త్ కార్డులిచ్చి మెరుగైన సేవలు అందిస్తాము. రాష్ట్రంలో 90శాతం వ్యాధులు ఎలాంటివి వస్తున్నాయి, వాటిని నివారణకు ఏంచేయాలనే దానిపై దృష్టి పెడుతున్నాం. ఈ క్రమంలోనే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాము. ఇందులో ఏపీని నెంబర్ వన్ చేస్తాం. ప్రధాని పిలుపుతో ఏపీని గ్రీన్ ఎనర్జీకి కేంద్రంగా మార్చబోతున్నాము. ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేస్తున్నాం. పట్టణాలు పరిశుభ్రంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నాము' అని సీఎం చంద్రబాబు వివరించారు.

## సుస్థిర పాలనతోనే అభివృద్ధి

'ప్రతి ఒక్క కుటుంబంలో ఐటీ వ్యక్తి ఉండాలని 1995లోనే చెప్పాను. నా పిలుపును ఎందరో స్ఫూర్తిగా తీసుకున్నారు. నేడు ప్రపంచంలోనే ఎక్కువ ఆదాయం సంపాదించే వారిలో భారతీయులు ముందుతున్నారు. వీరిలో ఏపీ పౌరులకే ఎక్కువ ఆదాయం వస్తోంది. నాడు నేను ఐటీ... నేడు ఏఐని ప్రమోట్ చేస్తున్నాను. ప్రతి ఒక్కరూ ఏఐ ఉపయోగించుకోవాలి. ప్రపంచాన్ని ఏఐనే శాసించబోతోంది. సమర్థవంతమైన నాయకుడు, సుస్థిర పాలన ఉన్న చోటే సంక్షేమం, అభివృద్ధి జరగుతాయి. అది మన ప్రధాని నరేంద్రమోదీ చేతల్లో చూపించారు. 2004లోనూ టీడీపీ అధికారంలోకి వచ్చి ఉండుంటే ఏపీ అగ్రభాగాన ఉండేది. 2019లో గెలిచినా ఇంతటి విధ్వంసం జరిగేది కాదు. విభజన హామీల్లో భాగంగా రాష్ట్రానికి కేంద్రం ఎయిమ్స్ కేటాయించింది.రూ.300 కోట్ల విలువ చేసే 183 ఎకరాల భూమిని ఎయిమ్స్‌కి కేటాయించాను. దేశంలో ఎక్కడా లేని వాతావరణం మంగళగిరి ఎయిమ్స్‌కి ఉంది. కేంద్రం రూ.1618 కోట్ల వ్యయంతో 960 బెడ్లతో ఆస్పత్రిని నిర్మించింది. ఆస్పత్రిలో నీళ్లు లేక 600 టిప్పర్లతో నీళ్లు తెప్పిస్తున్నామని ఎయిమ్స్ డైరెక్టర్ నాకు చెప్పారు. పక్కనే కృష్ణా నదివున్నా ఎయిమ్స్‌కి నీరివ్వలేదంటే గత పాలకులను ఏమనాలి? అది ప్రభుత్వమేనా? ప్రాధాన్యతలు తెలియని వ్యక్తులు పాలన చేస్తే ఎలా ఉంటుందో గత ఐదేళ్ల కాలంలో చూశాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు వైసీపీ అసమర్థతపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పీ4 విధానంతో పేదరిక నిర్మూలన

'ఉగాది రోజున పీ4 ప్రారంభిస్తున్నాము. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి.సంపద పెరిగింది.ఆర్థిక సంస్కరణలపై ఎక్కువగా మట్లాడి ప్రమోట్ చేశా. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10శాతం మంది... అట్టడుగున ఉన్న 20శాతం మందికి చేయూతనివ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధింవచ్చు. పబ్లిక్- ప్రైవేట్- పీపుల్స్- పార్టనర్ షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలకు అడుగులేస్తాం. సంపద సృష్టించి పేదలకు అందిస్తాము. పెన్షన్ ఇచ్చినా, అన్నా క్యాంటీన్‌లో భోజనం పెట్టినా పేదల కోసమే. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు అందిస్తున్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసానిచ్చారు.









చైతన్యరథం

# నిలువనీడ పీకేశారు!

- గృహ నిర్మాణ లబ్ధిదారులను వైసీపీ ముంచేసింది..
- రూ.2,378 కోట్ల గృహ నిర్మాణ నిధులను మురగబెట్టారు
- రూ.3,598 కోట్ల నిధులను దారిమళ్లించారు...
- 1,39,243 లబ్ధిదారులనూ జాబితానుంచి తొలగించారు...
- గత ప్రభుత్వ తప్పిదాలను కూటమి సరిదిద్దుతోంది
- అర్హులందరికీ గృహాల మంజూరీకై చర్యలు చేపట్టాం
- గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టీకరణ

అమరావతి (చైతన్య రథం): గత ప్రభుత్వ హయాంలో సకాలంలో ఇళ్లను పూర్తి చేయకపోవడం వల్ల దాదాపు రూ.2,378కోట్ల కేంద్ర నిధులు మురిగిపోయాయని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి ఆవేదన వ్యక్తం చేశారు. గృహ నిర్మాణ నిధులు దాదాపు రూ.3,598కోట్లను మళ్లించి నిరుపేదలకు అన్యాయం చేసిన ఘనత గత ప్రభుత్వానిదేనని దుయ్యబట్టారు. నిరుపేదలందరికీ శాశ్వత గృహవసతి కల్పించడంలో పూర్తిస్థాయిలో విఫలమైన గత ప్రభుత్వం.. కూటమిపై బురదజల్లే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు గృహనిర్మాణాలపై కేంద్రం రూ.20,726 కోట్లు రాష్ట్రానికి కేటాయిస్తే, ఆ నిధులను సక్రమంగా వినియోగించుకోకపోవడమే కాకుండా ఇళ్లను సకాలంలో పూర్తి చేయకపోవడం వల్ల దాదాపు రూ.2,378 కోట్ల కేంద్ర నిధులు మురిగిపోయాయన్నారు. గతంలో తమ ప్రభుత్వహయాంలో 2018లో ఆవాస్ సర్వే రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించి పీఎంఏవై గ్రామీణ్ –1.0 క్రింద 3,18,987 మంది లబ్ధిదారులను గుర్తించి కేంద్ర వెబ్‌సైట్లో ఫీడ్ చేయడం జరిగిందన్నారు.అయితే గతప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ పోర్టల్ నుండి 1,39,243మంది లబ్ధిదారులను తొలగించి వారికి అన్యాయం చేసిందన్నారు. కేంద్ర పోర్టల్లో మిగిలిన 1,79,744మంది లబ్ధిదారుల్లో 1,79,060మంది లబ్ధిదారులకు 2021–22లో కేంద్రం ఇళ్లను కేటాయించిందన్నారు. ఇంకా ఆ కేంద్ర పోర్టల్లో మిగిలివున్న 684మంది లబ్ధిదారుల్లో 505 మందికి ఈ ఏడాదిలో కేటాయించడం జరిగిందన్నారు. ఈ విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని అంతా వక్రీకరిస్తూ తమ ప్రభుత్వంపై



బురద జల్లే విధంగా ప్రవర్తించడం విడ్డూరంగా ఉందన్నారు.

అదేవిధంగా 2014–19 మధ్యకాలంలో తమ ప్రభుత్వం ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథం క్రింద ప్రతి గృహానికి రూ.2.50 లక్షలమేర రాష్ట్ర నిధులను మంజూరు చేయడమే కాకుండా అదనంగా ఎస్సీలకు రూ.50వేలు,ఎస్టీలకు రూ.75వేలు మరియు పివిటిజిలకు రూ.లక్ష అందజేయడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం ప్రతి గృహానికి కేంద్రం ఇచ్చిన రూ.1.5 లక్షలకు అదనంగా కేవలం రూ.30 వేలు మాత్రమే ఇచ్చిందన్నారు.

### అర్హులందరికీ శాశ్వత గృహ వసతి

వచ్చే ఐదేళ్లలో అర్హత ఉన్న ప్రతి పేదవానికి శాశ్వత గృహ వసతి కల్పించాలనే దృఢనిశ్చయంతో తమ ప్రభుత్వం ఉందని పార్థసారథి వివరించారు. పీఎంఏవై–1.0 పథకం వాస్తవానికి ఈ ఆర్థిక సంవత్సరాంతానికి పూర్తికావాల్సి ఉందని, అయితే సీఎం చంద్రబాబు చొరవతో పథకాన్ని 2025 డిశంబరు వరకూ పొడిగించారన్నారు. ఈ పథకం క్రింద తమ ప్రభుత్వం 1.15 లక్షల గృహ నిర్మాణాలను పూర్తిచేయడం జరిగిందని, మిగిలిన 7.35 లక్షల గృహాల్లో 1.5 లక్షల గృహాలను జూన్ మాసాంతానికల్లా పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు.

అదే విధంగా పీఎంఏవై– 2.0 పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని చిత్తశుద్ధితో ఉన్నామన్నారు. ఈ పథకం క్రింద లబ్ధిదారులను గుర్తించే సర్వే ఇప్పటికే మొదలైందని, ఇప్పటి వరకూ 11,600 లబ్ధిదారులను గుర్తించడం జరిగిందన్నారు. ఈ పథకం క్రింద కేంద్రం నుండి దాదాపు ఐదు లక్షల గృహాలను మంజూరు చేయించుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నదన్నారు. ఇప్పటికే ఈ పథకం క్రింద 50 వేల గృహాలను మంజూరు చేయడం జరిగిందని, మార్చి మాసాంతానికి మరో 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేయించుకోవాలనే లక్ష్యంతో లబ్ధిదారులు గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేశామని మంత్రి పార్థసారథి వివరించారు.

## మహాశివరాత్రి ఉత్సవాల్లో సామాన్య భక్తులకే ప్రాధాన్యం



- ప్రతి భక్తునికీ దర్శనభాగ్యం కలిగేలా చర్యలు
- కోటప్పకొండ మహోత్సవాలపై మంత్రి సమీక్ష

అమరావతి (చైతన్య రథం): మహాశివరాత్రి ఉత్సవాల్లో సామాన్య భక్తులకే పెద్దపీట వేస్తున్నట్టు దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఆనం ఆధ్వర్యంలో కోటప్పకొండ మహ శివరాత్రి మహోత్సవాలపై సచివాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.

పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉండటం వల్ల కోటప్పకొండలో భౌతికంగా సమావేశం నిర్వహించకుండా, సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. భక్తుల భద్రత, వసతులు, ట్రాఫిక్ నిర్వహణ, అన్నదానం, వైద్య సదుపాయాలు, పండుగ ఏర్పాట్లపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహచర మంత్రితో పల్నాడు జిల్లా ఎమ్మెల్యేలకు సూచనలు చేశారు.

### భక్తుల భద్రతకు ప్రాధాన్యం

శివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, తాగునీటి సదుపాయాలు, వైద్య సహాయంవంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక అదనపు పోలీసు బలగాలను మోహరించి, భద్రతా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా, వీఐపీల రాకపోకలు సజావుగా ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సమావేశం నిర్ణయించింది.

## ముస్లిం ఉద్యోగులకు
# 'రంజాన్' వెసులుబాటు

అమరావతి (చైతన్య రథం): రంజాన్ పవిత్ర మాసంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ముస్లిం ఉద్యోగులందరూ సాయంత్రం పనివేళల ముగింపుకంటే ఒక గంట సమయం ముందుగానే బయటకు వెళ్లేందుకు అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్టు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. అమరావతిలో ప్రభుత్వ నిర్ణయాన్ని వెల్లడిస్తూ గంట సమయం ముందస్తు అనుమతి విషయాన్ని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, గ్రామ వార్డు సచివాలయాలతోపాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహించే ముస్లిం ఉద్యోగులందరికీ గంట సమయం ముందుగానే బయటకు వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని పేర్కొన్నారు. రంజాన్ పవిత్ర మాసంలో మార్చి 2నుంచి 30వరకు ఇస్లాం మతాన్ని ఆచరించే అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు వారి కార్యాలయాలు/ పాఠశాలలను ఒక



గంట సమయం ముందుగానే వీడడానికి అనుమతులను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మంత్రి వెల్లడించారు. ఈమేరకు సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల విభాగాధిపతులకు, జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా మార్గదర్శకాలు అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. రంజాన్ మాసంలో ఒక గంట ముందుగా ప్రభుత్వ శాఖల్లో పని చేసే ముస్లిం ఉద్యోగులు మతపరమైన ఆచారాలు నిర్వహించుకోవడానికి బయటకు వెళ్లేందుకు అనుమతించే నిర్ణయంపట్ల సీఎం చంద్రబాబుకు మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆధ్యాత్మిక యాత్రలకు పెద్దపీట!

- కుంభమేళాకు ఏపీ టూరిజం ప్రత్యేక బస్సు
- చంద్రబాబు చొరవతో ఏపీ టూరిజం అభివృద్ధి
- యాత్రా బస్ ప్రారంభించిన ఛైర్మన్ నూకసాని

అమరావతి (చైతన్య రథం): ఆధ్యాత్మిక యాత్రలకు ఆంధ్రప్రదేశ్ టూరిజం ప్రత్యేక ప్యాకేజీ ఏర్పాటు చేసిందని ఏపి టూరిజంకార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయగరాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళలో పాల్గొనే యాత్రికుల సౌకర్యార్థం ఏపీ టూరిజం కార్పొరేషన్ రెండు ఏసీ బస్సులను ఏర్పాటు చేసిందని వెల్లడించారు. నెల్లూరు నుండి ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం, ఒరిస్సామీదుగా ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాశీ, ప్రయగరాజ్, ఇతర తీర్థయాత్రలకు వెళ్లే మొదటి బస్సును బుధవారం కార్పొరేషన్ జీఎం శశిధర్‌తో కలిసి బుధవారం ప్రారంభించామన్నారు. ఆ విషయాన్ని మీడియాకు వెల్లడిస్తూ.. ఆంధ్రప్రదేశ్



టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఏపీలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలు ఆలయాలకు కొత్త ప్యాకేజీలు సిద్ధం చేస్తున్నామన్నారు. అలాగే తిరుపతి నుండి అరుణాచలం, తిరుపతి నుండి బెంగుళూరు, మైసూర్, ఊటీ, తిరుపతినుండీ చెన్నై ఊటీ, విశాఖపట్నం నుండి లంబసింగి, అరకు అన్నవరం సింహాచలం, శ్రీశైలం, విజయవాడ మొద లగు ప్రాంతాలకు టూరిజం శాఖ తరపున బస్సులు, వసతి సౌకర్యం ఏర్పాటుచేస్తున్నట్టు బాలాజీ తెలిపారు. భారత దేశంలోనే ఆంధ్రప్రదేశ్ టూరిజం ఒక రోల్ మోడల్‌గా ఉండేలా కార్పొరేషన్‌ని అభివృద్ధి చేస్తున్నా మన్నారు.టూరిజం మంత్రి కందులు దుర్గేష్ సలహాలు సూచన మేరకు రానున్న వేసవిలో కొత్త ప్యాకేజీలతో పర్యాటకుల్ని ఆకర్షిస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీ టూరిజం డివిజనల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఏపీ టూరిజం సిఆర్ఎం టీవీఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ‘మా భూములు మాకిప్పించండి’



- ఆన్‌లైన్ సమస్యలపై అర్జీలు సమర్పించిన బాధితులు
- సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామన్న ప్రతినిధులు
- అర్జీలు స్వీకరించిన నేతలు పల్లా, కొల్లు, బొరగం

అమరావతి (చైతన్య రథం): ‘ఎమ్మార్వో, వీఆర్వోలే అక్రమంగా మా భూమిని మరొకరి పేరిట మార్చారు. దీనిపై ఉన్నతాధికారులు విచారించి మాభూమి మాకు దక్కేలా చూడండి’ అంటూ చిత్తూరు జిల్లా సదుం మండలం కంభంవారిపల్లెకు చెందిన బండి మంజుల గ్రీవెన్స్‌లో అర్జీ సమర్పించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో నేతలు పల్లా శ్రీనివాసరావు, మంత్రి కొల్లు రవీంద్ర, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అర్జీలు స్వీకరించారు.

చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం మంగళంపేట గ్రామానికి చెందిన సయ్యద్ బాషా విజ్ఞప్తి చేస్తూ.. తన తాతగారి ఆస్తిని వైసీపీ మాజీ సర్పంచ్ సులేమాన్ సాహెబ్ కబ్జా చేశాడని.. కబ్జా నుండి తమ స్థలాన్ని విడిపించి న్యాయంచేయాలని గ్రీవెన్స్‌లో అర్జీఇచ్చారు. అలాగే,ప్రకాశంజిల్లా యర్రగొండపాలెం నుంచి పుల్లల చెరువు వరకు ఉన్న రహదారి చిన్నది కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని.. దాన్ని డబుల్ రోడ్డుగామార్చి వాహనదారుల సమస్యలు పరిష్కరించాలని.. అలాగే యర్రగొండపాలెం, పెద్దదోర్నాల, పెద్దారవీడు మండలాల్లోని పలు గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు దృష్టి పెట్టి గ్రామాల్లోని తాగునీటి సమస్యను పరిష్కరించాలని తూమాటి అచ్చయ్య విజ్ఞప్తి చేశారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం గరికపాడుకు చెందిన బండ్లమూడి సుజని విజ్ఞప్తి చేస్తూ.. తనకు తన నానమ్మ ద్వారా వారసత్వంగా వచ్చిన భూమిని ఆనలైన్ చేయకుండా మరొకరికి ఆన్‌లైన్ చేశారని.. జరిగిన తప్పును సరిచేసి భూమి తమ పేరుమీద ఆన్‌లైన్ చేయాలని నేతలకు అర్జీ సమర్పించారు. అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం మూగవారిపల్లె గ్రామానికి చెందిన మల్లెల వెంకటకుమార్ విజ్ఞప్తి చేస్తూ.. తనకు వెన్ను సమస్య కారణంగా జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగానికి మూడు నెలలు సెలవు పెట్టడంతో ఉద్యోగాన్ని తొలగించారని.. తనను తిరిగి విధుల్లోకి తీసుకునేలా అధికారులకు ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం విన్నకోటకు చెందిన ఉప్పలపాటి వెంకటకృష్ణారావు గ్రీవెన్స్‌లో నేతలకు అర్జీ ఇస్తూ.. ఎన్నిసార్లు అధికారులకు అర్జీలు పెట్టినా తమ భూమిని సర్వే చేసి హద్దులు చూపడంలేదని.. అధికారుల నిర్లక్ష్యంతో చెరువును ఎండగట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని.. దాంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని.. వెంటనే సర్వే చేసి ఎవరి భూములు వారికి హద్దులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

గత ప్రభుత్వంలో తమకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఆన్‌లైన్‌లో తమ పేర్లను తొలగించి తమ భూములను అధికారులు మరొకరి పేరుపై మార్చారని.. అవక తవకలపై విచారణ జరిపి భూమి తమకు దక్కేలా న్యాయం చేయాలని అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలం గంగవరం గ్రామానికి చెందిన సి శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం నాగులవరం గ్రామానికి చెందిన బొగ్గు శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వంలో సుమారు 44 ఇళ్లను 40 ఇండ్ల స్థలాలను అక్రమంగా అర్హులకు కాకుండా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలని నేతలకు ఫిర్యాదు చేశారు. సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా బాధితులకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రి కొల్లు రవీంద్ర, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు హామీ ఇచ్చారు.







# జగన్‌రెడ్డికి 2.0 పిచ్చి!

- ప్రజలు విసిరికొట్టినా జ్ఞానోదయం కలగడం లేదు
- 1.0లో ప్రజలను ఇబ్బంది పెట్టామన్న పశ్చాత్తాపం కూడా లేదు
- ప్రతిపక్ష హోదా దక్కకున్నా.. తిరిగి అధికారంపై యావ
- జగన్ వైఖరిపై ధ్వజమెత్తిన వ్యవసాయ మంత్రి అచ్చెన్న



అమరావతి(చైతన్య రథం): వైసీపీ నేత జగన్‌రెడ్డికి అధికారం పిచ్చి తారాస్థాయికి చేరిందని..ఆ విషయాన్ని జిల్లాస్థాయి నేతల సమావేశాల్లో స్పష్టం చేస్తున్నాడని రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కసారి అవకాశమిచ్చినందుకే.. జగన్ 1.0లో రాష్ట్రాన్ని విధ్వంసానికి గురి చేశాడని.. అందుకే ప్రజలు 151 స్థానాల నుంచి 11 స్థానాలకు పరిమితం చేశారన్నారు. అయినా.. జగన్‌రెడ్డికి జ్ఞానోదయం కలగడం లేదని మంత్రి అచ్చెన్న ఎద్దేవా చేశారు. జగన్ 1.0లో రాచరికం, పెత్తందారీ పోకడలు, నియంతపాలనతో అన్ని వర్గాలను వేధించామన్న భావన జగన్‌రెడ్డిలో ఇసుమంతైనా లేదని.. ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేని జగన్‌రెడ్డి..జగన్ 2.0కోసం అర్రులుచాస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ వ్యవహారం చూస్తుంటే.. పార్టీలో జగన్‌రెడ్డి, భారతీరెడ్డి మాత్రమే మిగులుతారని ఎద్దేవా చేస్తూనే.. జగన్ 2.0 అంటుంటే ఆయన కుటుంబ సభ్యులు భయంతో వణుకుతున్నారని అచ్చెన్న వ్యాఖ్యానించారు. జగన్ అధికారం కోరుకుంటున్నా డంటే.. గొడ్డలిపోటుతో వచ్చే గుండెపోటుకు ఎవరు బలికావాల్సివస్తుందో నన్న ఆందోళన కుటుంబంలో కనిపిస్తోందని వ్యంగ్యా స్త్రాలు విసిరారు. 1.0తో తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రాన్ని...2.0తో అదుకృతినే స్థితికి తీసుకురావాలనే జగన్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు కనిపిస్తోందంటూనే.. ఒక్కసారి అవకాశమిస్తేనే రూ.11 లక్షల కోట్లకు పైగా అప్పుల్లోముంచిన జగన్‌రెడ్డికి.. మరో ఛాన్స్ ఇస్తే ఏమవుతుందోనని రాష్ట్ర ప్రజలు బెంబేలెత్తుతున్నారని అచ్చెన్న వ్యాఖ్యానించారు.

ఒకసారి ఛాన్స్ ఇస్తే.. రాష్ట్రంలోని అన్ని వర్గాల పైనా పైశాచికత్వాన్ని, రాక్షసత్వాన్ని, నియంతృత్వ ధోరణిని ప్రదర్శించిన జగన్‌రెడ్డికి.. మరో ఛాన్స్ ఇస్తే తనలో దాగివున్న టెర్రరిజం నైపుణ్యాలనూ ప్రదర్శిస్తానని చెప్పకనే చెబుతున్నాడని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌కు అధికారంలో ఉండగా వచ్చే డబ్బు బస్తాలు నేడు కనిపించకపోయే సరికి జగన్‌రెడ్డికి నిద్ర పట్టడం లేదని, 1.0లో ప్రజలకు రూ.2.71లక్షల కోట్లు డీబీటీ ద్వారా అందించామని చెబుతున్న జగన్...తాను చేసిన రూ.11లక్షల కోట్లకు పైగా అప్పులకు సంబంధించి మిగిలిన మొత్తం ఎక్కడికి తరలించాడో రాష్ట్ర ప్రజలకు చెప్పడం లేదని అచ్చెన్న అన్నారు. జగన్‌రెడ్డి తాను దోచుకున్నవాటిని కప్పిపుచ్చుకునేందుకు, ప్రజలు తన దోపిడీని నిలదీయకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తూ... పైశాచికానందం పొందుతున్నాడని అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ‘ఇప్పటికే గత ఐదేళ్లలో ల్యాండ్, శాండ్, వైన్, మైన్, స్కీముల వెనుక చేసిన స్కాముల బాగోతాలు బయటపడుతుండడంతో జగన్‌రెడ్డికి జైలుకెళ్లాల్సిన పరిస్థితి వస్తుందేమోనని భయపడుతున్నాడు. అందుకే తన పార్టీ కార్యకర్తలు, నాయకులను పిలిచి వారికి ప్రభుత్వంపై లేనిపోని అబద్ధాలు చెప్పి రాష్ట్రంలో రాద్ధాంతం సృష్టించాలని ఆదేశిస్తున్నాడు’ అంటూ అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిత్యావసరాల ధరలు పెంచి, ప్రజల జేబులకు చిల్లులు పెట్టిన జగన్‌రెడ్డి.. పేద, బడుగు, బలహీన వర్గాలను పూర్తిగా రోడ్డున పడేయడానికే మరోసారి అధికారం కోరుతున్నాడని దుయ్యబట్టారు. 1.0లో దళితులను చంపి డోర్ డెలివరీ చేసిన జగన్‌రెడ్డి, 2.0తో నేరుగా ఇంటికే వెళ్లి చంపడానికి పెద్ద ప్లానే సెట్ చేస్తున్నాడంటూ విమర్శలు గుప్పించారు. 1.0లో ఎస్టీల హక్కులకు భంగం వాటిల్లేతే వాటిని గాలికొదిలేసిన జగన్‌రెడ్డి, నేడు కూటమి ప్రభుత్వంపై తప్పును రుద్దాలని ప్రయత్నిస్తున్నాడని, అదేవిధంగా 2.0తో గిరిజనుల సంపద మొత్తాన్ని దోచుకు నేందుకు, వారి హక్కులను రద్దు చేసి ప్రశ్నించే అవకాశం లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. 1.0లో బీసీలను ఉచకోత కోసి, నడిరోడ్డుమీద దారుణంగా గొంతుకోసి హత్యలు చేసిన జగన్‌రెడ్డి, 2.0తో బీసీల మనుగడను దెబ్బతీసి బానిసలుగా చేసుకోవాలన్న ప్రణాళికకు పదును పెడుతున్నాడని అచ్చెన్న దుయ్యబట్టారు. మైనార్టీలను వెంటాడి ఆత్మహత్యలు చేసుకునేలా చేశాడని, మహిళలు కనీసం రోడ్డుమీదకు రావాలన్నా భయపడే పరిస్థితి తెచ్చింది జగన్‌రెడ్డేనని, రుషికొండకు బోడి గుండుకొట్టి, రూ.500కోట్ల ప్రజాధనంతో విలాసవంతమైన భవంతిని కట్టుకున్న జగన్‌రెడ్డి.. మరోసారి అధికారమిస్తే రాష్ట్రంలోని కొండలు, గుట్టలన్నింటినీ దోచేసి వాటిపై తన అవినీతి సామ్రాజ్యాలను నిర్మించుకుంటానని చెప్పకనే చెబుతున్నాడని మంత్రి అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.విలువలు,విశ్వసనీయత, జవాబుదారీతనం, ప్రజాస్వామ్య పరిరక్షణ అనే పదాలను పాతరేసిన జగన్‌రెడ్డికి మరోసారి అధికారమిస్తే.. ఎలాంటి పరిణామాలు సంభవిస్తాయో రాష్ట్ర ప్రజలు ఆలోచించుకోవాలని అచ్చెన్న హెచ్చరించారు.

జగన్‌రెడ్డి తోబుట్టువు వైఎస్ షర్మిలే తన అన్న జగన్‌రెడ్డికి విలువలు,విశ్వసనీయత అనే పదాలు వాడే నైతిక హక్కు లేదని బహిరంగంగా వ్యాఖ్యానించారని, సొంతతల్లిమీదే కోర్టులో కేసువేసిన జగన్‌రెడ్డి ఇలాంటి పదాలు మాట్లాడడం హాస్యాస్పదమని అచ్చెన్న అన్నారు. తాడేపల్లి ప్యాలెస్ అధికారదాహంతో తహతహలాడుతోందని,అందుకే ప్రజలను పక్కదోవపట్టించేందుకు ప్రయత్నాలు మొదలెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలంతా జగన్‌రెడ్డి కుట్రలు,కుతంత్రాలు, అసత్య ప్రచారాలపట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యవ సాయ మంత్రి అచ్చెన్నాయుడు రాష్ట్రప్రజలకు హితవు పలికారు.

# హామీ నిలబెట్టుకున్న కూటమి

## అచ్చెన్న కృషితో అనూషకు ఉద్యోగం



అమరావతి(చైతన్య రథం): ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది. విశాఖపట్నా నికి చెందిన తహసీల్దార్ రమణయ్య గత ఏడాది ఫిబ్రవరి 2న హత్యకు గురయ్యారు.ఈ నేపథ్యంలో రమణయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని, తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని ఎన్ని కల ముందు ప్రస్తుత రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు హామీఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ హత్య కు గురైన రమణయ్య భార్య అనూషను డిప్యూటీ తహసీల్దార్‌గా నియామిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. రమణయ్య భార్య అనూషకు కారుణ్య నియామకంలో భాగంగా డిప్యూటీ తహసీల్దార్‌గా నియమించేందుకు మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా కృషిచేశారు.తమను ఆదుకుని,న్యా యం చేసినందుకు మంత్రి అచ్చెన్నా యుడుకు, ప్రభుత్వానికి డిప్యూటీ తహ సీల్దార్ అనూష కృతజ్ఞతలు తెలిపారు.

# ఆలపాటి గెలుపు ఖాయం

## ఎంపి కేశినేని శివనాథ్ ధీమా



విజయవాడ (చైతన్య రథం): ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లా ఎన్డీయే కూటమి బలపరిచిన ఉమ్మడి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ఖాయమని, ఎన్టీఆర్ జిల్లాలో భారీ మెజార్టీ వస్తుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఉమ్మడి కృష్ణా -గుంటూరు జిల్లాల ఎన్డీయే కూటమి బలపరిచిన ఉమ్మడి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ ఆధ్వర్యంలో నేతల ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. సమావేశంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటు నమోదు చేయించుకున్న గ్రాడ్యుయేటర్ల ఓటర్ల మ్యాపింగ్ కార్యక్రమం చురుగ్గా సాగుతుందన్నారు. ఎన్డీయే కూటమి నేతలు ప్రతి 30 మంది ఓటర్లకు ఒక పరిశీలకుడిని నియమించి మ్యాపింగ్ చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తొలి ప్రాధాన్యత ఓటును ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు వేసేలా క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నారన్నారు. పట్టభద్రులను కచ్చితంగా పోలింగ్ బూత్‌కి తీసుకువచ్చి ఓటు వేయించేలా కూటమి నేతలు, కార్యకర్తలు పనిచేస్తున్నారన్నారు. ఆలపాటి వంటి మేధావులు శాసనమండలిలో ఉండాలన్నారు. ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు ఈ ఎన్నికలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ గ్రాడ్యుయేట్స్ ఓటర్లను చైతన్య చేస్తున్నారని చెప్పారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్‌రావు, బోండా ఉమామహేశ్వరరావు, తంగిరాల సౌమ్య, వసంత వెంకట కృష్ణ ప్రసాద్, కొలికపూడి శ్రీనివాసరావు, శ్రీరామ్ రాజ గోపాల్ తాతయ్య, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, జనసేన జిల్లా పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను, ఏపీ స్టేట్ మాదిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి, ఏపీ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర రావు, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్‌మీరా, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శులు కనపర్తి శ్రీనివాసరావు, ఎమ్. ఎస్. బేగ్‌లతోపాటు ఎన్టీఆర్ జిల్లా కృష్ణా జిల్లా ఎన్డీయే కూటమి నేతలు, నియోజక వర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, అబ్జర్వర్లు పాల్గొన్నారు

# తేడావస్తే చర్యలే!

- ప్రభుత్వాసుపత్రులపై సీఎం నిరంతర సమీక్ష
- రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు




అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ముఖ్యమంత్రి స్థాయిలో ప్రభుత్వాసు పత్రులు పనితీరుపై నిరంతర సమీక్ష జరుగుతోందని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు తెలిపారు. ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవు తున్న అంశాల్లో అనతికాలంలో సాను కూలత సాధించకుంటే ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, అడ్మినిస్ట్రేటర్లపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించా రు. బుధవారం ఆయన సచివాలయం లోని వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి 256 ప్రభుత్వ ఆస్పత్రుల సూప రింటెండెంట్లు,అడ్మినిస్ట్రేటర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆస్పత్రుల సేవల నాణ్యతపై సమీక్షనిర్వహించారు. మొద టి దఫా అభిప్రాయ సేకరణ గత నెల 27న జర్గగా, రెండో విడత అభిప్రాయ సేకరణ ఈనెల 7న జరిగినట్లు కృష్ణబాబు తెలిపారు. మొత్తం ఆరు అంశాలపై ప్రజాభిప్రాయ సేకరణ జరగ్గా.. 5 అంశాలకు సంబంధించి ప్రజల్లో సానుకూలత మెరుగైందన్నారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండటం, వారి ప్రవర్తన, మందుల సరఫరా, అవినీతి విషయాలకు సంబం ధించి ప్రజల్లో సానుకూలత వ్యక్తమైం దని చెప్పారు.

డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని స్పందించిన రోగుల శాతం 58నుంచి 84 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు. డాక్టర్ల ప్రవర్తన బాగుంద న్న వారి సంఖ్య 65 నుంచి 82 శాతా నికి పెరిగిందని ఐవీఆర్‌ఎస్ సర్వేలో తేలిందన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో పరిశుభ్రత విషయంలో వ్యక్తమైన ప్రజాభిప్రాయం పట్ల కృష్ణబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిశుభ్రత బాగా లేదన్నవారి సంఖ్య మొదటి సర్వేలో వెల్లడైన 33 శాతం నుంచి రెండో సర్వేలో 59 శాతానికి పెరిగినట్లు చెప్పారు. పరిశుభ్రత విషయంలో ఇంకా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు.

# గిరిజన హక్కుల రక్షణకు కూటమి కట్టుబడి ఉంది

## ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు



అమరావతి (చైతన్య రథం): గిరిజనుల అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని, గిరిజన హక్కుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో బొరగం మాట్లాడారు. 1/70 చట్టం గురించి ఆదివాసీలు అపోహలు పెట్టుకోవద్దని అంటూనే.. జీఓ 3ని అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం గిరిజన సంక్షేమం, వారి అభివృద్ధికి కృషి చేస్తోందని ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ 1985లో జీఓ 275 ఇచ్చి గిరిజన హక్కు ల సంరక్షణకు కృషి చేశారని, ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా చంద్రబాబు 2000లో జీఓ 3ను పునరుద్ధరించి గిరి జనుల్లో మనో ధైర్యాన్ని నింపారన్నారు. వైసీపీ ప్రభుత్వం జీఓ 3ను రద్దు చేస్తే.. కనీసం రివ్యూ పిటిషన్ కూడా వేయక పోవడం శోచనీయమన్నారు. వైసీపీ ప్రభు త్వానికి గిరిజనుల సంక్షేమం, అభివృద్ధిపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని బొరగం ఆగ్ర హం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం ఆదివాసీలను అన్ని విధాలుగా అణగదొ క్కాలని చూసిందని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ లందరికీ మౌలిక సదుపాయాలు, రోడ్లు, వంతెనలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. అర కు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన ఘనత చంద్రబాబుదని, ఆదివాసీల కోసం పనిచేసే చంద్రబాబుకు ఎంతో రుణపడి ఉన్నామన్నారు. నారా లోకేష్ పాదయాత్ర సమయంలో జీవో 3 పునరుద్ధరణకు స్పష్టమైన హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ.. ఇచ్చిన హామీ మేరకు జీఓ 3ని అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ట్రైకార్ చైర్మన్ బొరగం భరోసానిచ్చారు.

### తాడేపల్లి ప్యాలెస్ నుంచి దుష్ప్రచారం

ఆదివాసీల కోసం పనిచేసే కూటమి ప్రభుత్వంపై జగన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ నుంచి బురద జిమ్ముతున్నాడని గిరిజన నాయకుడు ధారూనాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, గిరిజన సంక్షేమ మంత్రి ఇప్పటికే 1/70పై స్పష్టత ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వంపై కక్షతోనే పులివెందుల ఎమ్మెల్యే జగన్.. గిరిజనులను పక్కదారిపట్టించే ప్రకటనలు చేయడం సిగ్గుచేటని ధారూనాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.డోలీ వ్యవస్థను రూపుమాపేందుకు ప్రయత్నించిన చంద్రబాబుపై జగన్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నాడని దుయ్యబడు తూ.. గత ఐదేళ్లలో ఏనాడైనా జగన్‌రెడ్డి ఆదివాసీలను పట్టించుకున్న దాఖలాలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో గిరిజన గురుకులాలను నిర్వీర్యం చేశారని, జీఓ 3ను సుప్రీంకోర్టు కొట్టేస్తే.. జగన్‌లో కనీస చలనం లేదన్నారు. ఐటీడీఏలను జగన్‌రెడ్డి జేబుసంస్థల్లా వాడుకుని అవినీతికి అడ్డగా మార్చారన్నారు. గిరిజనులకు ఉచిత విద్యుత్ పథకాన్ని నిలిపేసిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని.. గత ఐదేళ్లలో గిరిజనులపై హత్యలు, అత్యాచారాలు, దాడులు, దౌర్జన్యాలతో వైసీపీ ప్రభుత్వం పేట్రేగిపోయిందని.. అలాంటి పార్టీకి ఇప్పుడు గిరిజనుల గురించి మాట్లాడే అర్హత లేదని ధారూనాయక్ దుయ్యబట్టారు.

## మార్చిలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్

# త్వరలోనే టీచర్ల బదిలీకి చట్టం

అమరావతి (చైతన్య రథం): మెగా డీఎస్సీ నోటిఫికేషన్ మార్చిలో విడుదల చేయనున్నట్టు పాఠశాల విద్యాశాఖ పేర్కొంది. 16,347ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి గతంలోనే జీవో జారీచేశామని, జూన్‌నాటికి బడుల్లో కొత్త టీచర్లు ఉంటారని వివరించింది. మంగళవారం నిర్వహించిన కార్యదర్శుల సమావేశం లో విద్యాశాఖపై ఆ శాఖ కార్యదర్శి కోన శశిధర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జీవో 117కు త్వరలో ప్రత్యామ్నాయం తెస్తామన్నారు. గతంలో టీచర్లకు 45 రకాల యాప్‌లు ఉండేవని, వాటిని ఒక్క యాప్‌లోకి మార్చామన్నారు. త్వరలో టీచర్ బదిలీల చట్టం తెస్తామని, అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై బిల్లు పెట్టే అవకాశం ఉందన్నారు. వీసీల నియామకం తర్వాత రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలకూ ఏకీకృత చట్టం అమలు చేస్తామని శశిధర్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# జగనన్న.. 'ఘోరం ముద్ద'!

ప్రజలు సుఖసంతోషాలతో ఉంటే నీచులకు నచ్చదు. జగన్‌రెడ్డిలాంటి పెత్తందారులకు అస్సలు నచ్చదు. ప్రజలను ఆకలితో అలమటించేలా చేసి, వారి దుస్థితిపై చలిమంట కాచుకోవడం జగన్‌రెడ్డికి ఇష్టం. ప్రజాధనాన్ని దోచుకుని.. తాడేపల్లి ప్యాలస్‌లో దాచుకున్న జగనాసురుడు.. నేడు కూటమి ప్రభుత్వం ప్రజలకు కడుపునిండా అన్నం పెడుతుంటే జీర్ణించు కోలేక -సర్కారుపై విషంగక్కుతున్నది అందుకే.

పేదల కడుపునింపిన 'అన్న క్యాంటీన్'లను మూయించిన నీచచరిత్ర జగన్‌రెడ్డిది. పేదల ఉన్నతికి లబ్ధిచేకూర్చే పథకాలను నిర్వీర్యం చేసిందే కాకుండా, విష పత్రికలో అబద్ధాలు ప్రచారం చేస్తూ వచ్చాడు. వేల కోట్ల ప్రజాధనాన్ని బినామీ కాంట్రాక్టర్లకు దోచి పెట్టిన జగన్‌రెడ్డి.. విద్యార్థుల ఆకలి తీర్చే మధ్యాహ్న భోజన పథకానికి రూపాయి కేటాయించ లేకపోవడం -జగన్ నైజానికి నిలువుటద్దం. విద్యార్థులతో మామ అని బలవంతంగా పిలిపించుకుని బిల్డప్ ఇవ్వడమే తప్ప.. నిజమైన మేనమామగా ఆకలి కేకలు పట్టించుకున్న దృశ్యం ఐదేళ్ల కాలంలో ఒక్కటీ కనిపించలేదు. పథకాలకు తన పేరు పెట్టుకోవడంలో చూపించిన శ్రద్ధ, వాటి అమలుపై ఇసుమంతైనా చూపని జగన్‌రెడ్డి, విద్యార్థుల ఆకలి కేకలతో తాడేపల్లి గుడారం నుంచి శ్రవణానందం పొందాడు. 'జగనన్న గోరుముద్ద' పేరు పెట్టి.. ఘోరాతి ఘోరమైన ముద్ద పడేసిన కర్కోటకుడు జగన్ అన్నది జగమెరిగిన సత్యం.

ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు పెద్దన్నగా ప్రచారం చేసుకున్న జగన్.. ఆయా వర్గాల విద్యార్థులకు కనీస పోషకాహారం అందించడంలో పూర్తిగా విఫలమయ్యా డు. కోడిగుడ్లు, పాలు సరఫరా చేసిన వారికి వేల కోట్ల బకాయిలు పెట్టి విద్యార్థులకు పౌష్టికాహారం అందకుండా చేసిన ఘనత జగన్‌దే. వంట కార్మికుల జీతాలివ్వకపోవడం.. సరైన వసతులు కల్పించక పోవడం వైసీపీ ప్రభుత్వ దివాళా పాలనకు నిదర్శనం. చివరకు చిక్కీలకు రూ.56 కోట్లు బకాయిలు పెట్టిన హీనుడు జగన్‌రెడ్డి.

## 'గోరుముద్ద' అంటే విద్యార్థులకు, కార్మికులకు 'గోరుచుట్టు'

అధికారంలో ఉన్నపుడు అన్న క్యాంటీన్లు మూసేసి పేదల కడుపుకొట్టిన జగన్‌రెడ్డి -పేద విద్యార్థులకు పట్టెడన్నం పెట్టే మధ్యాహ్న భోజన పథకాన్నీ నిర్వీర్యం చేశాడు. 2014-19 టీడీపీ హయాంలో దిగ్వి జయంగా అమలైన మధ్యాహ్న భోజన పథకానికి.. వైసీపీ సర్కారు తూట్లు పొడిచింది. సీఎంగా తన అసమర్థ చర్యలతో జగన్‌రెడ్డి రాష్ట్రంలో విద్యార్థులకు పట్టెడన్నం దొరకని పరిస్థితి తెచ్చాడు. కూటమి ప్రభుత్వ హయాంలో



కడుపునిండుగా ఇష్టమైన భోజనం చేస్తున్న విద్యార్థులను చూసి తట్టుకోలేక విష పత్రికలో తప్పుడు ప్రచారాలు సాగిస్తోన్న జగన్‌రెడ్డి.. తన హయాంలో 'గోరుముద్ద'ను ఘోరం చేసిన వైనానికి సమాధానం చెప్పాలి.

## 'బకాయిల భోజనం'

వైసీపీ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వీర్యం చేసింది. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో మెనూ అమలు కాలేదు. వారు పెట్టిందే మెనూగా ఉండేది. జగనన్న గోరుముద్ద పేరుతో అందించిన మెనూ సక్రమంగా లేదని మార్పులు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు విన్నపాలను ఏనాడూ పట్టించుకోలేదు. మెనూ నచ్చకపోవడంతో చాలామంది విద్యార్థులు అయిష్టంగానే భోజనాలు చేసేవారన్నది ఎవరూ కాదనలేని నిజం.

రాష్ట్రవ్యాప్తంగా 88 వేలమందికి పైగా ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులు నెలకు రూ.10వేల వేతనం ఇస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అమలు చేయకపోవటం మోసంకాక మరేమిటి? పాలు సరఫరా చేసిన కర్ణాటక పాల ఉత్పత్తుల సమాఖ్యకు రూ.130 కోట్లు బిల్లులు పెండింగ్‌లో పెట్టడంతో వారు చేతులు ఎత్తేయడం నిజం కాదా? కోడిగుడ్లు సరఫరా చేసే వ్యాపారులను నెలల తరబడి బిల్లుల కోసం కార్యాలయాల చుట్టూ తిప్పించడం వాస్తవం కాదా? కరోనా సమయంలో పాఠశాలలు తెరవకపోయినా, విద్యార్థుల ఇళ్లకు బియ్యం, గుడ్లు, చిక్కీ అందించిన కార్మికులకు కనీసం కనికరం చూపకుండా, వారి జీతాలను సకాలంలో చెల్లించకుండా క్షోభపెట్టిన జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి.

అప్పుడే పుట్టిన పసిబిడ్డల నుంచి బడికెళ్లే పిల్లల వరకూ పోషకాహారలోపం, రక్తహీనత లేకుండా ఉండేందుకు చంద్రబాబు తీసుకొచ్చిన పథకాలను నిర్వీర్యం చేసింది జగన్‌రెడ్డే. ప్రభుత్వ కార్యాలయా లకు రంగులు వేసేందుకు, బినామీ కాంట్రాక్టర్లకు ప్రజాధనం దోచిపెట్టేందుకు, నాడు-నేడు పేరిట దోపిడీ సాగించేందుకు వేల కోట్ల ప్రభుత్వ సొమ్ము మంచినీళ్ల ప్రాయంగా వృథా చేసింది జగన్ సర్కారే.

మధ్యాహ్నభోజనం అమల్లో 1నుంచి 8వ తరగతి వరకు చదివే విద్యార్థులకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో అమలు చేస్తుంటే, 9, 10తరగతి విద్యార్థులకు మొత్తంగా రాష్ట్రప్రభుత్వమే భరించాలి. కానీ జగన్‌రెడ్డి నిధులు కేటాయించకపోగా కేంద్రం ఇచ్చిన నిధులనూ పక్కదారి పట్టించాడు. జగన్‌రెడ్డి హయంలో ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ అధ్వానంగా ఉండేది. చాలా పాఠశాలలకు ప్రహరీలు లేవు. వంటషెడ్లు లేవు. ప్రమాదాల్లో ప్రభుత్వం ఆదుకోకపోయినా, సదుపాయాల కల్పనను గాలికొదిలేసిన కార్మికులు చాలాచోట్ల మధ్యాహ్న భోజన పథకాన్ని చెట్లకిందే నిర్వహించేవారు. కార్మికులకు కనీస వేతనాలివ్వకుండా, గుర్తింపుకార్డులు, పీఎఫ్, గ్రాట్యుటీ, పెన్షన్ అమలు చేయకుండా శ్రమను దోచుకున్నది జగన్ జమానాలోనే.

## అన్నలా తోడుగా నిలుస్తున్న యువ నేత

జగన్‌రెడ్డి హయాంలో పెండింగ్‌లోవున్న బకాయిలను తీరుస్తూ, రాష్ట్రాన్ని జోన్లవారీగా విభజించి విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా ప్రత్యేక మెనూతో భోజనం అందిస్తున్న కృషి విద్యా మంత్రి నారా లోకేష్‌దే. జగన్‌రెడ్డి నియంతృత్వ ధోరణిలో రద్దు చేసిన ఇంటర్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించి, శుచి-శుభ్రత, నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులకు సంతృప్తికరమైన భోజనం అందిస్తోంది కూటమి ప్రభుత్వం. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు మరింత నాణ్యమైన భోజనం అందించేందుకు కూటమి ప్రభుత్వం బృహత్తర చర్యలు చేపట్టింది. మధ్యాహ్న భోజనం, సంక్షేమ పథకాలలో తృణధాన్యాలను చేర్చడం, సన్నబియ్యం వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి సంస్కరణలు నారా లోకేష్ చొరవతో ప్రవేశపెట్టిందే. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అధునాతన పథకాల ద్వారా పోషకాహారంతో కూడిన భోజనం అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. తల్లిలా ప్రేమగా అన్నంపెడుతూ.. అన్నలా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే యువ నాయకత్వంలో, రాష్ట్ర విద్యార్థులు తమ కలల భవితను నిర్మించుకుంటున్నారు. అది భరించలేని జగన్ మాత్రం సొంత పత్రికలో విషపు రాతలతో గగ్గోలు పెడుతున్నాడు.

**- స్వరూప, అనలిస్ట్**

## ఆలపాటిని గెలిపిద్దాం

- మైనారిటీ యువత ఓటు హక్కు వినియోగించుకోవాలి
- టీడీపీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షేక్ మొహమ్మద్ నూర్



అమరావతి (చైతన్య రథం): ఉమ్మడి కృష్ణ -గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజాని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దామని టీడీపీ రాష్ట్ర మైనారిటీ విభాగం కార్యదర్శి మహమ్మద్ నూర్ పిలుపునిచ్చారు. మైనారిటీ యువత అత్యధికగా పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

ఆలపాటి మంచి వ్యక్తి, విద్యావంతుడు, స్నేహశీలి అని, మొదటి ప్రాధాన్యత ఓటుతో ఆయనను గెలిపిద్దామన్నారు. జగన్ ప్రభుత్వంలో యువత అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వంలో, నారా లోకేష్ సారథ్యంలో 'జాబ్ ఫస్ట్' నినాదంతో యువతను ప్రోత్సహిస్తోన్న విషయం గుర్తెరగాలన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి ప్రాధాన్యతనిస్తూ.. ఏపీని అభివృద్ధిపథంవైపు తీసుకెళ్తున్న చంద్రబాబు సారథ్యంలోని కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని నూర్ పిలుపునిచ్చారు.

# జగన్ పాపం పండింది!

- తప్పు చేసినవాళ్లు శిక్షలనుంచి తప్పించుకోలేరు
- యజ్ఞశాలవద్ద చెప్పులేసుకున్న ఘనుడా.. కూటమిని విమర్శించేది
- బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ ధ్వజం

అమరావతి(చైతన్య రథం): చొక్కా వేసుకొని వెళ్లని యజ్ఞశాలవద్ద చెప్పులేసుకుని వెళ్లిన ఘనుడు జగన్ అని బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ జగన్‌పై విరుచుకుపడ్డారు. మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ... 'ఒకసారి ఇందిరాగాంధీ స్టేడియంలో రాష్ట్ర అభివృద్ధి కోసం యజ్ఞం చేస్తానని జగన్ చెప్పి చెప్పులేసుకొని యజ్ఞశాలకు వెళ్లిన వ్యక్తి. వైసీపీ నేతల పాపాలు... పుట్టలోని పాముల్లా ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయి. గుడ్లగూబ ఏవిధంగా వెలుగును చూడలేదో అదేవిధంగా వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వం చేస్తున్న రాష్ట్రాభివృద్ధిని చూడలేని పరిస్థితుల్లో ఉన్నారు. వైసీపీ పాల్పడిన తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి దుర్మార్గం ఇప్పుడు సిట్ అరెస్టులతో బయటపడింది' అని బుచ్చి రాంప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. '40 ఏళ్ల నుండి కర్ణాటక ప్రభుత్వం టీటీడీకి నెయ్యి సరఫరా చేస్తోంది. వాళ్ల ఆధ్వర్యంలో సరఫరా అయ్యే నందిని నెయ్యి కంపెనీని ఎందుకు పక్కన పెట్టారో చెప్పాలి. నందిని అంటే దేశంలోనే అత్యున్నత ప్రమాణాలతో నడుపుతున్న సంస్థ. అనేక ప్రభుత్వాలు మారినా వారికే టెండర్ ఇచ్చేవారు. అన్ని ప్రభుత్వాలు బాధ్యతతో ప్రవర్తించాయి. జగన్ మాత్రం అందుకు భిన్నంగా ప్రవర్తించి వేరేవారికి టెండర్ ఇచ్చారు. ఇంట్లోనే దేవుడి సెట్టింగ్ వేసిన మహానుభావుడు జగన్. తన ఇంటికి 5 కిలోమీటర్ల దూరంలో వెంకటాయపాలెంలో దేవుడి గుడి ఉంది. అక్కడికి



వెళ్లి దండం పెట్టుకొని రావచ్చు, ఉగాది సంబరాలు చేసుకోవచ్చు. కానీ దేవుడి గుడినే తన ఇంట్లో సెట్ వేసి.. పాపానికి ఒడిగట్టిన ఘనత జగన్‌కే దక్కుతుందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

జగన్‌కు హిందువులపై, దేవుళ్లపై గౌరవం లేదని, చొక్కలు కూడా వేసుకోని యజ్ఞశాల వద్ద చెప్పులు వేసుకుని జగన్ తన దుర్గార్గ మనస్థత్వాన్ని బయటపెట్టుకున్నాడని దుయ్యబట్టారు. జగన్ ఐదేళ్ల పాలనలో జరగని అక్రమాలు లేవని, సుబ్బారెడ్డి టీటీడీ ఛైర్మన్‌గా ఆలయానికే మచ్చ తెచ్చాడన్నారు. వారు చేసిన అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా బయటికి వస్తుంటే వైసీపీ నాయకులు ఒక్కొక్కరు ఒక్కొక్కరకంగా మాట్లాడుతున్నారని, బయటి బాగోతాలూ బయట పడుతుంటే వైసీపీ ఉక్కిరి బిక్కిరి అవుతోందన్నారు. తప్పు చేసిందేకాక ఎదురుదాడికి దిగుతూ కూటమి ప్రభుత్వంపై నిందలుమోపుతున్న వైసీపీ నేతలంతా జైలుకెళ్లక తప్పదన్నారు. వైసీపీ హయాంలో ఆలయాలకు జరిగిన అపచారాలను వివరిస్తూ.. తొమ్మిది నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ఎక్కడైనా ఒక్క సంఘటనైనా అలాంటిది చోటుచేసుకుందా? అని నిలదీశారు. దేవాలయాలపైనా, దేవుళ్లపైనా, పూజార్లపైనా దాడులకు పాల్పడిన వైసీపీ నేతలు.. ప్రాయశ్చితాన్ని అనుభవిస్తూ కూడా జ్ఞానం లేకుండా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ దుర్మార్గాలను బహిర్గతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని, పాపాలకు పాల్పడిన ఏ ఒక్కరూ శిక్షలనుంచి తప్పించుకోలేరని బుచ్చి రాంప్రసాద్ హెచ్చరించారు.

# భీమిలి బీచ్‌లో అక్రమ నిర్మాణాలు - కోర్టుకు కమిటీ నివేదిక




(విశాఖపట్నం) భీమునిపట్నం బీచ్‌లో అక్రమ నిర్మాణాలపై హైకోర్టులో విచారణ జరిగింది. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి భీమునిపట్నం బీచ్ వద్ద సీఆర్‌జడ్ నిబంధనలకు విరుద్ధంగా శాశ్వత కాంక్రీట్ నిర్మాణాలు చేపట్టారంటూ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో మరోసారి విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా గతంలో విశాఖ కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, సీఆర్‌జడ్ అధికారులతో వేసిన కమిటీ అక్రమ నిర్మాణాలపై కోర్టుకు తమ నివేదిక సమర్పించింది. హైకోర్టు ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి రూపొందించిన నివేదికను కమిటీ కోర్టుకు అందజేసింది. ఈ నివేదికను పరిశీలించిన కోర్టు కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్‌ను ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

# కూటమితోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం : కిడారి శ్రావణ్‌కుమార్

తణుకు (చైతన్యరథం): ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపుకు కృషి చేయాలని అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర జీసీసీ చైర్మన్. కిడారి శ్రావణ్ కుమార్ తణుకు నియోజకవర్గ శాసన సభ్యులు ఆరిమిల్లి రాధ కృష్ణ తణుకు టౌన్ 1వ వార్డులో బుధవారం తిరుగుతూ ప్రతి ఒక్క ఓటరును కలిసి కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. అనంతరం చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, నిరుద్యోగులు ఉపాధి ఉద్యోగుల అవకాశాలు కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని అందుకే కూటమి ప్రభుత్వాన్ని డబల్ ఇంజన్ సర్కాన్ని ఢిల్లీలో గెలిపించారని అన్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కిడారి శ్రావణ్ కుమార్ ఓటర్లను కోరారు. ఉద్యోగస్తుల



సమస్యలు రైతులు నిరుద్యోగుల పరిష్కారం కావడానికి కూటమి ప్రభుత్వం పై నమ్మకం ఉంచి కూటమి అభ్యర్థి అయిన పేరబత్తుల రాజశేఖర్‌ని ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

# మంత్రి గొట్టిపాటి చొరవతో పూర్తయిన ఎస్సీ హాస్టల్ పునర్నిర్మాణం



బాపట్ల (చైతన్యరథం): గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరిన బాపట్ల జిల్లా సంతమాగలూరు ఎస్సీ వసతి గృహం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో పూర్వ వైభవం సంతరించుకుంది. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో రేకులు విరిగి, బాత్ రూమ్స్ తలుపులు లేకుండా, శిథిలావస్థకు చేరిన హాస్టల్ భవనాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ రూ.45 లక్షల నిధులతో పునర్నిమించారు. నాలుగు నెలల క్రితం సంతమాగలూరు పర్యటనలో భాగంగా హాస్టల్ పరిస్థితిని, విద్యార్థుల దుస్థితిని చూసి చలించిన మంత్రి గొట్టిపాటి విద్యార్థులకు ఎటువంటి ఆటంకాలూ లేకుండా హాస్టల్ భవనాన్ని పూర్తి స్థాయిలో ఆధునికీకరణ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతే కాకుండా వైసీపీ హయాంలో సాంఘిక, సంక్షేమ వసతి గృహాలు నిర్లక్ష్యానికి గురువుతున్న విషయాన్ని సంబంధిత మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి దృష్టికి కూడా తీసుకెళ్లారు. మంత్రి డోలా కూడా వెంటనే స్పందించి సంబంధిత శాఖ నుంచి నిధులను విడుదల చేశారు. ఇలా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని... వసతి గృహానికి మరమ్మత్తులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించారు. పూర్తి స్థాయిలో ఎస్సీ హాస్టల్ అందుబాటులోకి రావడంతో విద్యార్థులతో పాటు చుట్టు పక్కల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం మంత్రి గొట్టిపాటి చూపుతున్న చొరవకు వారంతా తమ కృతజ్ఞతలు తెలియజేశారు. పునర్నిర్మాణం పూర్తి చేసుకున్న సంతమాగలూరు ఎస్సీ హాస్టల్ భవనాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం సందర్శించారు. ఆధునికీకరించిన భవన సముదాయాలను, ఇతర ప్రాంతాలను మంత్రి స్వయంగా తిరిగి పరిశీలించారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో సాంఘిక, సంక్షేమ హాస్టల్ భవనాలన్నీ నిర్వహణాలోపం, నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరాయని తెలిపారు. సంతమాగలూరు ఎస్సీ హాస్టల్ లో 2019 తెలుగుదేశం ప్రభుత్వ సమయంలో మొత్తం 170 విద్యార్థులు ఉండేవారని గుర్తు చేశారు.

# గిరిజనుల అటవీ భూములను దోచుకుంది పెద్దిరెడ్డి, సజ్జల సోదరులే



- ●అయన్నపాత్రుడి వ్యాఖ్యలను వక్రీకరించి గిరిజనులను రెచ్చగొట్టడం సిగ్గుచేటు
- ●1/70 చట్టాన్ని సవరించే ఆలోచన కూటమి ప్రభుత్వానికి లేదు
- ●రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్

వైసీపీ నాయకులు గత ఐదేళ్లు గిరిజనుల భూములు దోచుకుని వారిని తీవ్ర అన్యాయానికి గురిచేసి ఇప్పుడు ధర్నాలతో కొత్త నాటకానికి తెరలేపారని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్ తీవ్రంగా విరుచుపడ్డారు. అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడి మాటాలను వక్రీకరించి 1/70 చట్టాన్ని సవరిస్తామని వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటున్నారు. 104 ఎకరాల అటవీ భూముల్లో సొంత ఎస్టేట్ కట్టుకున్న పెద్దిరెడ్డి భూ భాగోతాన్ని విడిచిపెట్టి గిరిజనులపై కపట ప్రేమ కురిపించడం జగన్నాటకంలో భాగమని వ్యాఖ్యానించారు. గిరిజనులకు ద్రోహం జగన్‌రెడ్డి తండ్రి రాజశేఖర్‌రెడ్డితోనే ప్రారంభమైందని, బయ్యారంలో 1.70లక్షల ఎకరాల అటవీ భూములను రాజశేఖరరెడ్డి తన అల్లుడికి కట్టబెట్టారన్నారు. ఏజన్సీ ప్రాంతాల్లో వైసీపీ నాయకులు బంద్ నిర్వహించడంపై కొండారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. 'విశాఖ ఏజెన్సీలో బాక్సైట్ గనుల్ని జగన్‌రెడ్డి బినామీ పెన్నా ప్రతాప్‌రెడ్డికి కట్టబెట్టారు. తండ్రి రాజశేఖర్‌రెడ్డి సెజ్‌ల పేరుతో గిరిజనుల అసైన్డ్ భూముల్ని రద్దు చేసి.. ప్రైవేట్ కంపెనీలకు అమ్ముకుంటే.. తనయుడు జగన్ రెడ్డి ఇళ్ల పట్టాల పేరుతో అటవీ భూముల్ని లాక్కున్నాడు. విశాఖ ఏజెన్సీలో బాక్సైట్ తవ్వకాలను తెలుగుదేశం ప్రభుత్వం నిలిపివేస్తే.. జగన్ రెడ్డి లాటరైట్ పేరుతో రూ.15,000 కోట్ల విలువైన బాక్సైట్ తన బంధువైన వై.వీ.సుబ్బారెడ్డికి కట్టబెట్టాడు. పెసా చట్టాన్ని కూడా ఉల్లంఘించి నాలుగు లక్షల ఎకరాల గిరిజన భూములు ప్రైవేటు వారికి కట్టబెట్టిన నీచ చరిత్ర జగన్ రెడ్డిది. రాష్ట్రంలో 1/70 అటవీ హక్కుల చట్టాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసి ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు భూహక్కులు కల్పించి గిరిజనులకు తీరని ద్రోహం చేసింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు పెద్ద మనసుతో గిరిజనులకు భూములు ఇస్తే.. అధికారంలోకి రాగానే వైసీపీ ప్రభుత్వం గిరిజన రైతులకు అవే భూములను లాక్కున్నారు. గత ఐదేళ్లు ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ మైనింగ్ విచ్చలవిడిగా జరుగింది నిజం కాదా? బాక్సైట్ తవ్వకాలు యదేచ్ఛగా కొనసాగించి కోట్లాది రూపాయలు దోచుకుంది వాస్తవం కాదా?. గిరిజనులకు ఎవరు న్యాయం చేశారో? వారికి ఎవరు ద్రోహం చేశారో? చర్చకు జగన్ రెడ్డి సిద్ధమా? అంటూ నరహరి ప్రసాద్ సవాల్ విసిరారు.

# మాట నిలబెట్టుకున్న మంత్రి అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం (చైతన్యరథం) : ఎన్నికల ముందు ఇచ్చిన హామీని మంత్రి అచ్చెన్నాయుడు నిలబెట్టుకున్నారు. విశాఖకు చెందిన తహసీల్దార్ రమణయ్య గత ఏడాది ఫిబ్రవరి 2న హత్యకు గురయ్యారు. ఈ నేపథ్యంలో రమణయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని, రమణయ్య కుటుంబానికి తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందని ఎన్నికల ముందు ప్రస్తుత రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ హత్యకు గురైన రమణయ్య భార్య అనూషను డిప్యూటీ తహసీల్దార్ నియామిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రమణయ్య భార్య అనూషకు కారుణ్య నియామకంలో భాగంగా డిప్యూటీ తహసీల్దార్ నియమించేందుకు మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా కృషి చేశారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి : కూన



పొందూరు (చైతన్యరథం): మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ కోరారు. పొందూరు వెలుగు కార్యాలయంలో డీఆర్‌డీఏ, సెర్ప్, మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ పాలన, నాయక త్వంపై ఈసీలు, సీసీలు, సీఎఫ్‌లు, వీవోలకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘాలుగా బలో పేతమైతే వ్యక్తులుగా బలోపేతం కాగలరని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు సీహెచ్ రామ్మోహన్, ఎంఎంఎస్ అధ్యక్షురాలు అరుణ ,ఏపీఎం రమణమూర్తి, సీసీ జి. శ్యామలరావు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తాం : గొండు శంకర్



శ్రీకాకుళం (చైతన్యరథం): గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. మంగళవారం గార, ఆరంగిపేట కరణాలపేట, కుమ్మరి పేట తదితర గ్రామాల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సీసీ రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఆరంగిపేట నుంచి కొర్ని వరకు బీటీ రోడ్డుగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పల్లెవెలుగు బస్సుల ద్వారా ప్రజలకు రవాణా సౌకర్యాలను అందుబాటులో తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ పీసా వెంకటరమణమూర్తి గార మాజీ సర్పంచ్ బడగల వెంకట అప్పారావు,గార పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీమాజీ చైర్మన్ కొంక్యాణ రమణమూర్తి, సర్పంచ్ కె.ఆదినారాయణ పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన 60 కుటుంబాలు



బొబ్బిలి (చైతన్యరథం): బొబ్బిలి మండలం రాముడువలస గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన 60 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. బొబ్బిలి కోటలో చింతాడ జయప్రదీప్, చింతాడ డేవిడ్ ఆధ్వర్యంలో వీరంతా ఎమ్మెల్యే బేబీనాయన సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా బేబీనాయన వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

## కూటమి అభ్యర్థి గెలుపుకై ఇంటింటి ప్రచారం



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కడియం మండలం వేమగిరి నందు ఎన్డీయే కూటమి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదేశానుసారం వేమగిరి తోట ఏరియా నందు టీడీపీ యువ నాయకులు గోరంట్ల రవిరామ్ కిరణ్, కడియం ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, మాజీ ఎంపీపీ మార్గాని సత్యనారాయణ, కడియం మండల అధ్యక్షులు వెలుగుబంటి రఘురామ్ (నాని), రాష్ట్ర బీసీ నాయకులు లంక శ్రీను, వేమగిరి గ్రామ అధ్యక్షులు గుత్తుల కృష్ణ.

జనసేన నాయకులు పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి కూటమి ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మొదటి ప్రాధాన్యత ఓటును 1వ నెంబర్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వాసంశెట్టి నాగబాబు, దంగేటి రాంప్రసాద్, కొప్పిశెట్టి నాగేశ్వరావు, దంగేటి శ్రావణ్ కుమార్, గుత్తుల శేషగిరి, వాసంశెట్టి రమణ, జాన్ బాబు దంగేటి శివ, వాసంశెట్టి వెంకట్రావు. జనసేన నాయకులు కోలా శ్రీను, కొప్పుశెట్టి రాజేష్, సుంకర గోపాల కృష్ణ, పులుపు రవి, రామకృష్ణ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేద్దాం

**•పిలుపు ఇచ్చిన ఎమ్మెల్యే సత్యానందరావు**



కొత్తపేట (చైతన్యరథం): ఎన్డీయే కూటమి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఎన్డీయే కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పట్టభద్రులను కోరారు.కొత్తపేట గ్రామంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ పేరాబత్తుల రాజశేఖర్ కు అవకాశం ఇవ్వడం ద్వారా పట్టభద్రుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని తెలిపారు.నిరుద్యోగుల కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు.పట్టభద్రుల తరుపున శాసన మండలిలో తన గళం వినిపించే పేరాబత్తుల రాజశేఖర్ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రుల ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. కొత్తపేట నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన విధంగానే ఎమ్మెల్సీ ఫలితాలలో అత్యధిక మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. కొత్తపేట నియోజకవర్గంలో భారీ మెజారిటీని అందించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు బహుమతిగా ఇవ్వాలని ఎమ్మెల్యే సత్యానందరావు కూటమి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి భాస్కరరావు, బీర ఇస్సాక్, వాసంశెట్టి సత్యనారాయణ, ముద్రగడ ఫణి, కూడుపూడి శ్రీను, అనాలా మనోజ్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేరాబత్తులకు మద్దతుగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి ప్రచారం

రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరానికి మద్దతుగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం ఆయన 29,30 డివిజన్లలో టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా డివిజన్లలో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్లను కలుసుకుని పేరాబత్తులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి విజయం చేకూర్చాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కొక్క సమస్య పరిష్కారం అవుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల ఆదరాభిమానాలను విశేషంగా పొందుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. గ్రాడ్యుయేట్ల సమస్యలను, యువత ఆశలను శాసనమండలిలో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం వినిపిస్తారని అన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లను కలుసుకొని, వారితో మాట్లాడి, కూటమి అభ్యర్థికి ఓట్లు పడేలా చూడాలని స్థానిక నాయకులకు సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాజశేఖర్ గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. మీ అమూల్యమైన ఓటును ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజ్ఞానవంతుడు పేరాబత్తుల రాజశేఖరానికి వేయాలని గ్రాడ్యుయేట్లను కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్డీయే పరిపాలనచూసి ఓటేయండి



పి.గన్నవరం (చైతన్యరథం): ఎన్డీయే కూటమి బలపరిచిన పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు దువ్వరపు రామారావుతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఏడు నెలల ఎన్డీయే కూటమి పాలనతో రాష్ట్రం తిరిగి పురోగాభివృద్ధి వైపు పయనిస్తుందని, వైసీపీ పాలనలో వ్యవస్థలన్నీ సర్వనాశనం అయ్యాయని అన్నారు. కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రజలు సాధారణ ఎన్నికల్లో విశ్వసించారని కాబట్టే భారీ మెజార్టీతో గెలిపించారని, ప్రజల ఆకాంక్షల మేరకు పరిపాలన సాగుతోందన్నారు. ఈనెల 27వ తేదిన జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ఎన్డీయే కూటమి ఎనిమిది నెలల పరిపాలన చూసి ఓటేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, పి.గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కన్వీనర్ నామన రాంబాబు, పి.గన్నవరం తెలుగుదేశంపార్టీ పరిశీలకులు షేక్ సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ రూరల్ లో హోరాహోరీగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**•అన్ని వర్గాల మద్దత్తు కూడగడుతున్న కుడుపూడి సత్తిబాబు**



కాకినాడ (చైతన్యరథం): ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రులను ఆకర్షిస్తూ, నియోజకవర్గం కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు కోసం బుధవారం కాకినాడ రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు ముఖ్య అతిథులుగా హాజరై, కరప మండలంలోని కరప, వలసపాకల, ఇతర గ్రామాలు, కాకినాడ రూరల్ మండలంలోని 47, 49, 50 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఓటు హక్కు విలువను గుర్తు చేస్తూ, అభ్యర్థి గెలుపు కోసం మద్దతు కోరారు. ప్రచారంలో కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ పేరాబత్తుల రాజశేఖర్ పట్టభద్రుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తారని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగస్తుల హక్కులను కూటమి ప్రభుత్వ సహకారంతో సాధించగలరని హామీ ఇచ్చారు. ఆయన అభ్యర్థిత్వాన్ని సమర్థిస్తూ ఆయన పేరు ఎదుట ఒకటవ నెంబర్ అంకె వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు వైసీపీ చీకటి పాలనను తరిమి కొట్టి అభివృద్ధిని వేగవంతం చేసేందుకు కూటమి ప్రభుత్వాన్ని గెలిపించిన విధంగానే ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా కూటమికి పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ కటకంశెట్టి బాబి, పెంకె శ్రీనివాస్ బాబా, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, రూరల్ మండల అధ్యక్షులు సీతయ్య దొర, 50వ వార్డు కార్పొరేటర్ పలివేల త్రిమూర్తులు, గాయత్రీ కోరారు.

## పేరాబత్తుల గెలుపుకై అయితాబత్తుల ఇంటింటి ప్రచారం



అమలాపురం (చైతన్యరథం): ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 12, 16, 17, 18, 23వ వార్డులలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ కర్రోతుబంగార్రాజు, జనసేన నాయకులు కల్వకోలను తాతాజీ, టీడీపీ పట్టణ అధ్యక్షులు నేతాజీ, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, పట్టణ టీడీపీ ఉప అధ్యక్షులు దిన్నబాబు, మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ, టీఎన్‌టీయూసీ అధ్యక్షులు వలవల శివరావు, కర్రిరామస్వామి, రాష్ట్ర టీడీపీ ఎస్సీసెల్ ఉప అధ్యక్షులు పోలమూరి ధర్మపాల్, అధికారి బాబ్జి, మాజీ కౌన్సిలర్ మట్టపర్తి గౌరి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, తెలుగుదేశంపార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన దాసరి శ్యామ్ చంద్రశేషు

జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): ఈనెల 27వ తేదీన ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుండగా జంగారెడ్డిగూడెం మండలంలోని శ్రీనివాసపురంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్‌చంద్ర శేషు వినూత్నంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి తరపున పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించాలని, మీ మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా స్థానిక యువతతో కాసేపు షెటిల్ ఆడుతూ వినూత్న రీతిలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే నారా లోకేష్ నాయకత్వంలో మెగా డీఎస్సీ నిర్వహణ ఉంటుందని, దానితోపాటు ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో చంద్రబాబునాయుడు విజన్‌తో ఈ రాష్ట్రానికి ఐదు లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకురావడంతో పాటు నాలుగు లక్షల 70 వేల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖరంను గెలిపిస్తే ప్రభుత్వం తరపున ప్రతినిధిగా పనిచేస్తూ ఈ ప్రాంతంలో ఉన్న యువతి యువకులకు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి ముఖ్య భూమిక పోషించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.



## భారీ మెజార్టీతో ఆలపాటి గెలుపు ఖాయం : ఎంపి కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లా ఎన్డీయే కూటమి బలపరిచిన ఉమ్మడి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపు ఖాయమని, ఎన్టీఆర్ జిల్లాలో భారీ మెజార్టీ వస్తుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల ఎన్డీయే కూటమి బలపరిచిన ఉమ్మడి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కాలనీలోని ది వెన్యూ కన్వెన్షన్ సెంటర్ లో బుధవారం ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ఎన్డీయే కూటమి నేతల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటు నమోదు చేయించుకున్న గ్రాడ్యుయేటర్ల ఓటర్ల మ్యాపింగ్ కార్యక్రమం చురుగ్గా సాగుతుందన్నారు. ఎన్డీయే కూటమి నేతలు ప్రతి 30 మంది ఓటర్లకు ఒక పరిశీలకుడిని నియమించి మ్యాపింగ్ చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తొలి ప్రాధాన్యతా ఓటును ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఓటేసేలా క్షేత్రస్థాయిలో కూడా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పట్టభద్రులను కచ్చితంగా పోలింగ్ బూత్‌కి తీసుకువచ్చి ఓటు వేయించే విధంగా కూటమి నాయకులు కార్యకర్తలు పనిచేస్తున్నారన్నారు. ఆలపాటి రాజా వంటి మేధావులు శాసనమండలిలో ఉండాలన్నారు. ఎన్డీయే కూటమి కుటుంబ సభ్యులు ఈ ఎన్నికలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ గ్రాడ్యుయేట్స్ ఓటర్లను చైతన్య చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్‌రావు, బొండా ఉమామహేశ్వరరావు, తంగిరాల సౌమ్య, వసంత వెంకట కృష్ణప్రసాద్, కోలికపూడి శ్రీనివాసరావు, శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డురి శ్రీరామ్, జనసేన జిల్లా పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను, ఏపీ స్టేట్ మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి, ఎపి వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో చేతన ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు



నందిగామ (చైతన్యరథం): నెహ్రూ నగర్ కమ్మ కళ్యాణ మండపంలో చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేతి వృత్తిపై ఆధారపడి పని చేసే వారికి బాసటగా చేతన ఫౌండేషన్ అండగా నిలుస్తుంది. చిరు వ్యాపారాలు నిర్వహించుటకు 40 తోపుడు బళ్లు, 10మంది మహిళలకు కుట్టు మిషన్లు, 10 పిండి రుబ్బే గ్రైండర్లు చేతన ఫౌండేషన్ ద్వారా చేత ఫౌండేషన్అధ్యక్షుడు వెనిగండ్ల రవికుమార్ మంగళవారం నందిగామలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య హాజరయ్యారు. అర్హులైన పేద, చిరు వ్యాపారస్తులకు తోపుడు బళ్ళు, కుట్టు మిషన్లు, గ్రైండర్లు ఎమ్మెల్యే అందజేశారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ చేతన ఫౌండేషన్ సంస్థ ద్వారా సమాజంలో మరిన్ని సేవలు నిర్వహించటానికి ముందడుగు వేస్తున్నారని తెలిపారు. చేతన ఫౌండేషన్ ద్వారా కొన్ని సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. చాలామంది ఉపాధి పొందుతున్నారని వెల్లడించారు.

## కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : కన్నాలక్ష్మీనారాయణ



సత్తెనపల్లి (చైతన్యరథం) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సత్తెనపల్లి పట్టణంలోని రాఘవేంద్ర బాలకుటీర్, బాబా గురుదేవ్ డిగ్రీ కళాశాల టీచర్లతో నియోజకవర్గ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, ఉపాధ్యాయులు ప్రతిభావంతులు, మేధావులు అందరు కూడా జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత ఎన్నికల్లో కూటమి విజయం సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం కోసం ఉపాధ్యాయుల పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు. రానున్న రోజుల్లో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేస్తామని హామీ ఇచ్చిన కన్నా... కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి డాక్యుమెంటరీ విడుదల



విజయవాడ (చైతన్యరథం): పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు డిల్లీలోని తన కార్యాలయంలో బుధవారం ఆయన చేతుల మీదుగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి చరిత్ర డాక్యుమెంటరీని విడుదల చేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ ఆధ్వర్యంలో వాసవి అమ్మవారి డాక్యుమెంటరీని రూపొందించారు. డూండి రాకేష్ ఆధ్వర్యంలో పలువురు ఆర్యవేశ్య సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారి చరిత్రని తనచేతుల మీదుగా విడుదల చేయడం చాలా ఆనందదాయకంగా ఉందని రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు గంటి హరీష్, పార్థసారథి, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు అమ్మవారి చరిత్రను తిలకించి హర్షం వ్యక్తం చేశారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి చరిత్ర అహింస, స్త్రీల ఆత్మ గౌరవం వంటి విలువలకు నిదర్శనంగా నిలుస్తుందని, పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. వాసవి కన్యకాపరమేశ్వరి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. వాసవి మాత కరుణాకటాక్షాలతో ప్రజలు సుఖశాంతులతో, పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యలమర్తి వి.రమేష్, జనరల్ సెక్రటరి ఏవీవోపీఏ అండ్ వాసవి ట్రస్ట్, న్యూఢిల్లీ, రేకపల్లి హతినాథ్ గుప్త, ప్రెసిడెంట్, టెంపుల్ కమిటి, న్యూఢిల్లీ, ఆరేటి సురేష్ మెంబర్ ఏవీవోపీఏ న్యూఢిల్లీ, కేఆర్ కే ఆర్య జాయింట్ సెక్రటరి, ఏవీవోపీఏ న్యూఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటిని గెలిపించండి... పట్టభద్రులకు కాగిత పిలుపు



పెడన (చైతన్యరథం): విద్యావేత్త, సహనశీలి, త్యాగమూర్తి, మాజీమంత్రి అందరి కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా మన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను చట్టసభలకు పంపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యానించారు. పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా గురువారం బంటుమిల్లి మండలం, బంటుమిల్లి గ్రామంలో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్టూడెంట్ లీడర్‌గా కష్టపడి చదివిపైకి వచ్చిన ఉమ్మడి కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు గ్రాడ్యుయేట్స్ సమస్యలు తెలుసునని, ఆ సమస్యలను పరిష్కరించే విధంగా చట్టసభలలో ఎంతో పట్టుదలతో కృషి చేస్తారని అన్నారు. ఈనెల 27వ తేదీన జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ప్రథమ ప్రాధాన్యత ఓటు 1 అంకెపై వేసి భారీ మెజార్టీతో రాజేంద్ర ప్రసాద్ ను పట్టభద్రులు అందరూ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో కొనసాగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



మంగళగిరి (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మద్దతుగా బుధవారం మంగళగిరి పట్టణంలో నాయకులు ప్రచారం నిర్వహించారు. శ్రీచైతన్య స్కూలు, నారాయణ కాలేజీ, శ్రీచైతన్య కాలేజీ, రవీంద్రభారతి స్కూలు అధ్యాపకులు, టీచర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి విజయం చేకూర్చాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కొక్క సమస్య పరిష్కారం అవుతోందన్నారు. గ్రాడ్యుయేట్ సమస్యలను శాసనమండలిలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ వినిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ కందుల నాగార్జున, మంగళగిరి నియోజకవర్గ టిఎన్‌టియూసి ప్రధాన కార్యదర్శి గోసాల రాఘవ, వార్డు అధ్యక్ష కార్యదర్శులు కొల్లి వేణు, కారంపూడి శివరామకృష్ణ, సార మేకల గంగాధర్‌రావు, చెల్లూరి వీర వెంకట సత్యనారాయణ, పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షుడు మహమ్మద్ అరీఫ్, జింక మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యువత జీవితాల్లో వెలుగులు నింపనున్న పీ4



గుంటూరు (చైతన్యరథం) : పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ "ద్వారా ఏపీ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలతో విదేశాలకు వలసలు పోకుండా తలెత్తుకు జీవించేలా వెలుగులు నింపే సామర్థ్యం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే సాధ్యమని 20 లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఆకాంక్షించారు. గుంటూరులో శిఖర హాస్పిటల్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని హెలిప్యాడ్ వద్ద శాసనసభ్యులతో కలిసి స్వాగతం పలికారు. అనంతరం గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ మాట్లాడుతూ... త్వరలో కూటమి ప్రభుత్వం ప్రవేశబెట్టబోతున్న పీ4 "పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ "ద్వారా ఏపీ యువతకు ప్రభుత్వ ప్రోత్సాహకాలతో ప్రైవేట్ భాగస్వామ్యంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో విదేశాలకు వలసలు పోకుండా స్వదేశంలోనే తలెత్తుకు జీవించేలా వెలుగులు నింపే సామర్థ్యం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమని 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.

# నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి

**- టీడీపీ కడప అధ్యక్షుడు సుగవాసి**



రాజంపేట, (చైతన్యరథం): రాజంపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరయిన ఆర్థిక సహాయ చెక్కులను లబ్దిదారులకు రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం అందచేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. వివిధ ఆరోగ్య కారణాల రీత్యా ఆసుపత్రిలలో వైద్య సహాయం పొంది వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న వారికి కొంత ఊరటగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లబ్దిదారులకు కొంత మేర ఆర్థిక సహాయం మంజురుచేస్తున్నామన్నారు. అందులో భాగంగా బుధవారం రాజంపేట నియోజకవర్గంలోని 7 గురికి 6,36,546, ఆరు లక్షల ముప్పైరు వేల ఐదు వందల నలభై ఆరు రూపాయలు విడుదల చేశారన్నారు.) వీరిలో,1) పసుపులేటి దుర్గయ్య,(1,87,454), 2)మాడ పూరి శ్రీనివాసులు, (1,34,186),3) బత్తల శివప్రసాద్, (1,53,632),4) పి సుభాషిని, (37,142),5)పుల్ల జయరామిరెడ్డి, (45,178),6) పిట్టి కృష్ణయ్య,(25,524),7) గూనిపూటి స్వప్న 53,500 వీరికి ఆర్థిక సహాయం చెక్కుల రూపంలో లబ్దిదారులకు పంపిణి చేశారు. బాధితులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అందించినందుకు రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యంకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో లబ్దిదారులు, వారి బంధుమిత్రులు, నియోజకవర్గంలో వివిధ హెూదాల్లో ఉన్న సీనియర్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు కూటమి పార్టీల కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# 2.20 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**



నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ములుమూడి, కొమ్మరపూడి, 22వ డివిజన్ లలో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి బుధవారం శ్రీకారం చుట్టారు. తాను టెంకాయి కొట్టి శంకుస్థాపన చేస్తే పనులు ప్రారంభం కావలసిందేనని చెప్పిన గడువులోపు పని పూర్తి చేయాల్సిందేనని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలు నివాసం ఉన్న ప్రాంతాలలో సమస్యలను గుర్తించి అధికంగా అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తామన్నారు. ములుమూడి, కొమ్మరపూడి గ్రామాలలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇంకా సమస్యలను గుర్తించి మరింత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కొమ్మరపూడిలో ఎన్నో అభివృద్ధి పనులు చేసినా, కొమ్మరపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి అయితేనే తన కల సార్ధకం అవుతుందన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుమూడి, కొమ్మరపూడి గ్రామాలతోపాటు 22వ డివిజన్ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

**అధికారులు అందుబాటులో లేక ఎమ్మెల్యే కాకర్ల అసహనం**



ఉదయగిరి, (చైతన్యరథం): కొండాపురం మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ బుధవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసిల్దార్ కోర్టు పనిమీద కోర్టుకు వెళ్లగా డిప్యూటీ తహసిల్దార్ డిక్టేషన్‌పై రామాయపట్నం పోర్టుకు వెళ్లారు. ఆర్ఐ కన్ను ఆపరేషన్ నిమిత్తం సెలవులో ఉండగా, సీనియర్ అసిస్టెంట్, కొంతమంది వీఆర్వోలు మాత్రమే కార్యాలయంలో ఉన్నారు. దీంతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అసహనం వ్యక్తం చేశారు. వివిధ సమస్యల పరిష్కారం, సర్టిఫికెట్ల నిమిత్తం వారి పనులు మానుకొని కార్యాలయానికి వస్తే వారికి అధికారులు అందుబాటులో లేకపోతే వారి సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని అక్కడ ఉన్న రెవెన్యూ సిబ్బందిని ప్రశ్నించారు. కార్యాలయానికి వచ్చిన అర్జీదారులను గౌరవించి వారి పనులు జరిగేలా చూడాలన్నారు, లేదంటే వారికి సరైన సమాధానం చెప్పి ఇన్ని రోజుల లోపల పరిష్కారం అవుతుందని చెప్పి ఆ తేదీకి పరిష్కరించాలన్నారు. పరిష్కారం కానీ సమస్యలను, అవి ఎందువల్ల కావు వివరంగా తెలియపరచాలన్నారు. వైసీపీ నాయకుల, పెత్తనాలను అరికట్టాలన్నారు. దొడ్డి దారిన ఇంకా వారు అక్రమాలకు పాల్పడుతున్నారని, వారికి సహకరించిన అధికారులను ఉపేక్షించేది లేదని తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయానికి సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. 19 మంది వీఆర్వోలు ఉండవలసి ఉండగా, పదిమంది మాత్రమే ఉన్నారని, పబ్లిక్ టాయిలెట్స్, పహరీ లేదని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సిబ్బంది భర్తని త్వరలోనే పరిష్కరిస్తానని, పహరి, టాయిలెట్స్, ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అవకతవకలు లేకుండా రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, మీరు పరిష్కారం చేయనందునే, అర్జీలు నేరుగా నా దగ్గరకు వస్తున్నాయని, అలా జరగకుండా సమస్యలు పరిష్కారం చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు దామ మహేశ్వరరావు, టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ నెంబర్ తాటికొండ అనూష మాజీ మండల ఉపాధ్యక్షులు చంద్రబాబు నాయుడు సర్పంచ్ పూసల వెంగప నాయుడు మాజీ మండల కన్వీనర్ హరిబాబు తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి లక్ష్యం

**- ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం**



చిత్తూరు, (చైతన్యరథం): ప్రజా సమస్యలు పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం,రాష్ట్ర టిడిపి కార్యవర్గ కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, మండల టిడిపి అధ్యక్షుడు భాష్యం విశ్వనాథ నాయుడు అన్నారు. బుధవారం బాలాజీ కళ్యాణ మండపంలో టిడిపి మండల సర్వసభ్య సమావేశం పార్టీ అధ్యక్షులు విశ్వనాథ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి పూజా కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా మునిరత్నం మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు అన్నారు. అలాగే జనం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి జన నాయకుడు పోర్టల్ ను పార్టీ కార్యాలయంలో ప్రారంభించారన్నారు. దాని ద్వారా నియోజకవర్గం లోని ప్రజలందరూ వారి వారి సమస్యలను పరిష్కరించు కోవడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు జాతీయ టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు గత ఐదు సంవత్సరాలు వైసీపీ నేతుల దాస్టికానికి బలైన ప్రతి కార్యకర్తను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రీకారం

**- కంభంలో ఎమ్మెల్యే ముత్తుముల ప్రజాదర్బార్**

గిద్దలూరు, (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారానికి గిద్దలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శ్రీకారం చుట్టారు. నేరుగా ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం చేసే దిశగా ముందడుగు వేస్తున్నారు. బుధవారం ఉదయం కంభం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో "ప్రజాదర్బార్" కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులపై తక్షణమే స్పందించి పరిష్కారం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెన్షన్ మంజూరు కోసం వచ్చిన వృద్ధుడికి తన స్వంత నిధుల నుండి 4వేలు అందజేశారు. ప్రభుత్వం నుంచి పెన్షన్ వచ్చేంత వరకు తానే పెన్షన్ నగదు 4వేలు అందచేస్తానని వృద్ధుడికి భరోసానిచ్చారుఈ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి,అన్నీ శాఖలకు చెందిన మండల అధికారులు పాల్గొన్నారు. కంభం మండలంలోని ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో ఎమ్మెల్యే గారికి అందచేయగా వాటిని పరిశీలించి వెంటనే వాటిని పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. కంభం పట్టణానికి చెందిన కృష్ణమూర్తి అనే వృద్ధుడు తనకు పెన్షన్ రావటంలేదని ఎమ్మెల్యేకు అర్జీ అందచేయగా, వెంటనే స్పందించి ప్రభుత్వం నుండి సామాజిక పెన్షన్ మంజూరు అయ్యేంత



వరకు, తన స్వంత నిధుల నుండి తనకు ప్రతి నెల రూ. 4వేలు అందచేస్తానని హామీ ఇచ్చారు.

ఫిబ్రవరి నెల పెన్షన్ 4 వేల రూపాయల నగదును అతనికి అందచేశారు. అదే విధంగా ఒక చిన్నారి పూర్తి దివ్యంగుడై ఉన్నాడని ప్రస్తుతం 6 వేలు మాత్రమే పెన్షన వస్తుందని తన తల్లి తెలుపగా, వెంటనే స్పందించి రూ. 15 వేలు పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ఎంపీడీఓకి ఆదేశాలిచ్చారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజలు తమ గ్రామాల్లో ఎదుర్కొనుచున్న భూ సమస్యలు, రోడ్డు సమస్యలు, డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి అర్జీ రూపంలో తెలియచేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి సంక్షేమం, ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పాలనా సాగిస్తుందన్నారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొనుచున్న సమస్యలను తక్షణమే పరిష్కారం చేసే విధంగా అధికారులు సమాయత్తం కావాలన్నారు. ప్రజలను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పే పద్దతికి స్వస్థి చెప్పాలన్నారు. ప్రజలు అర్జీ ఇచ్చిన నిర్ణీత సమయంలో వాటిని పరిష్కారం చేసి అర్జీదారునికి తెలియచేయాలన్నారు. ఇక నుంచి ప్రజలకు ఏ సమస్య వచ్చిన ప్రజల వద్దకే వెళ్లి ఆ సమస్యలను పరిష్కారం చేయాలని, నియోజకవర్గంలో ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా తాను ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో ప్రతి గ్రామానికి, మండలానికి వస్తానని ప్రజలు ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తెలియచేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కొత్తపల్లి జ్యోతి, ఎంపీపీ తులశమ్మ, ఎంపీడీఓ వీర భద్రాచారి, తహసీల్దార్ కిరణ, మండల నాయకులు, కార్యకర్తలు, అర్జీదారులు పాల్గొన్నారు.

# రతనాలసీమ సాధనే సీఎం చంద్రబాబు లక్ష్యం

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- గొల్లపల్లి రిజర్వాయర్‌లో జలహారతి
- రిజర్వాయర్ ద్వారా చెరువులకు నీటి విడుదల చేసిన మంత్రి
- 'గొల్లపల్లి'తో తరలొస్తున్న పరిశ్రమలు
- చంద్రబాబు విజన్ కు 'గొల్లపల్లి' నిర్మాణమే నిదర్శనం
- కుప్పం వరకూ ప్రతి ఎకరాకూ నీరందిస్తాం
- తట్టమట్టి కూడా వేయని జగన్
- అర్హులందరికీ ఇళ్లు : మంత్రి సవిత



పెనుకొండ (చైతన్యరథం): రాయలసీమను రతనాల సీమగా మార్చడమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని, హంద్రీనీవా సుజల స్రవంతి పథకం కింద కుప్పంలోని చివరి ఎకరాకూ నీరందిస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత స్పష్టంచేశారు. గొల్లపల్ల రిజర్వాయర్ ద్వారా 265 చెరువులకు నీరందించే కార్యక్రమాన్ని మంత్రి సవిత బుధవారం చేపట్టారు. ముందుగా గొల్లపల్లి రిజర్వాయర్ లో జలహారతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చెరువులకు నీళ్లు నింపడానికి గొల్లపల్లి రిజర్వాయర్ గేట్లు తెరిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వాల హయాంలోనే రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు అభివృద్ధి చెందాయన్నారు. 2014లో రాష్ట్ర విభజన అనంతరం విభజిత ఆంధ్రప్రదేశ్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆర్థిక ఇబ్బందులు గురించి పట్టించుకోకుండా, గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేశారన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంతో సాగు, తాగునీటి కష్టాలు తప్పాయన్నారు. ఈ ప్రాజెక్టు కారణంగానే కియా, దాని అనుబంధ పరిశ్రమలు ఏర్పాటయ్యాయన్నారు. హంద్రీ-నీవా జలస్రవంతి పథకం కింద కుప్పంలోని చివరి ఎకరాకు కూడా సాగునీరందిస్తామన్నారు. రాయలసీమను రతనాల సీమగా, సస్యశ్యామలంగా మార్చడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. హంద్రీ నీవా పనులు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 80 శాతం మేర పూర్తయ్యాయన్నారు. తరవాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో, హంద్రీ -నీవా పనులు నిలిచిపోయాయన్నారు. మరోసారి సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడంతో హంద్రీ-నీవా పనులు ప్రారంభమయ్యాయన్నారు.

**నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాం**

సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన సాగిస్తోందని మంత్రి సవిత తెలిపారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, ఉచిత ఇసుక, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని తెలిపారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. జగన్ చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు చేశామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు త్వరలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను త్వరలోనే ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు పాలనపై ప్రజల్లో పూర్తి సంతృప్తి వ్యక్తంచేస్తున్నారన్నారు.

**అర్హులందరికీ ఇళ్లు...**

అర్హులైన వారందరికీ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి ఇస్తామని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఇళ్ల స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం చేస్తామన్నారు. ఇళ్ల స్థలాలు లేని వారికి స్థలంతో ఇంటి నిర్మాణానికి ఆర్థిక చేయూత అందిస్తామన్నారు. పట్టణాల్లో ఉన్న వారికి 2 సెంట్లు, గ్రామాల్లో పేదలకు 3 సెంట్లు స్థలం ఇస్తామన్నారు.పేదల సొంతింటి కల నెరవేర్చడమే సీఎం చంద్రబాబు ధ్యేయమని మంత్రి సవిత తెలిపారు.

**తట్టమట్టి కూడా వేయలేదు...**

2019 తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను గాలికొదిలేసిందని మంత్రి సవిత మండిపడ్డారు. అన్నమయ్య డ్యామ్ గేటు కొట్టుకుపోయినా పట్టించుకోలేదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ప్రారంభమైన హంద్రీ-నీవా ప్రాజెక్టు పనులను పూర్తిగా అటకెక్కించేశారన్నారు. ఎన్నికల ముందు హంద్రీ-నీవా పనులు పూర్తి చేస్తామని చెప్పిన జగన్...గెలిచిన తరవాత తట్టమట్టి కూడా వేయలేదని మండిపడ్డారు.

**భ్రమలో బతికేస్తున్న జగన్**

లండన్‌వెళ్లి వైద్యం చేయించుకున్నా జగన్ మానసిక పరిస్థితి మెరుగుపడలేదని, 2.0, 3.0 అంటూ ఆయన ఇంకా భ్రమలోనే బతికేస్తున్నారని మంత్రి సవిత ఎద్దేవా చేశారు. వైసీపీ చచ్చిపోయిందని స్వయంగా జగనే ఒప్పుకున్నారన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఇతర పార్టీల్లోకి వెళ్లిపోకుండా స్టేట్ మెంట్లు ఇస్తున్నారన్నారు. అధికారంలో ఉన్నన్నాళ్లూ గాల్లో తిరిగిన జగన్ రెడ్డికి ఇప్పుడు తత్వం బోధపడిందన్నారు. ఆయన మాటలను ప్రజలు పట్టించుకునే స్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మడకశిర మొదటి స్థానంలో నిలవాలి

**- మడకశిర టీడీపీ ఇన్‌ఛార్జ్ గుండుమల పిలుపు**



మడకశిర, (చైతన్యరథం): నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎమ్మీవోలతో మడకశిర టీడీపీ ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామి ఆర్ అండ్ బి వసతి గృహంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యను బోధించే విధంగా చూడాలన్నారు. ఉత్తీర్ణత శాతం పెంచాలన్నారు. జిల్లాలోని మొదటి స్థానంలో ఉండే విధంగా చూడాలని సూచించారు. నియోజకవర్గంలోని స్కూల్ భవనాల స్థితిగతులు అడిగి తెలుసుకొని శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి వాటిని పునర్నిర్మించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని విద్య శాఖ అధికారులకు సూచించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యాశాఖ ను నిర్వీర్యం చేశారన్నారు. నాడు నేడు పథకం ద్వారా వైసీపీ నాయకుల జేబులు నిండాయని ఉపాధ్యాయులను మద్యం షాపుల దగ్గర కాపలాకు పెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నా రు. కూటమి ప్రభుత్వంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు వసతులు ప్రభుత్వపరంగా కల్పిస్తున్నారన్నా రు. ఆ వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మంచి ఉన్నతమైన స్థానానికి ఎదిగే విధంగా విద్యాభ్యాసం నేర్పించే విధంగా చూడాలని సూచించారు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చూడాలన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి అన్ని మండలాల విద్యాధికారులు, మండల కన్వీనర్లు మద్దనకుంటప్ప లక్ష్మీనారాయణ, గణేష్, ప్రధాన కార్యదర్శి, రంగే గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ బీమ్ రాజ్ పాల్గొన్నారు.

## మా గురించి మాట్లాడితే మీ మీద గురి పెడతాం

**- ప్రకాశ్‌రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల వార్నింగ్**

**- తోపుదుర్తి ట్రాప్‌లో పడొద్దు**

**- వైసీపీ శ్రేణులకు పరిటాల సునీత హితవు**



అనంతపురం, (చైతన్యరథం): అధికారంలో ఉండగా కనీసం గ్రామాలకు రోడ్లు కూడా వేయలేని ప్రకాష్ రెడ్డి... అధికారం పోయాక రాజకీయ కక్షలు సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చాలా గ్రామాలకు రోడ్లు వేశామన్నారు. ఇప్పటికే 30 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. అలాగే బీటీ రోడ్లు కూడా పెద్ద ఎత్తున మంజూరు చేశామన్నారు. త్వరలో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. అయితే ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రకాష్ రెడ్డి కుట్రలు చేస్తున్నారన్నారు. ధ్వజమెత్తారు. ఇటీవల కనగానపల్లి మండలం గుంతపల్లిలో వ్యక్తిగత కారణాలతో ఇద్దరు వ్యక్తులు గొడవపడితే. అది పరిటాల కుటుంబంపై నెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఇందులో ఇరు వర్గాలకు గాయాలయ్యాయని, ఇరువర్గాల మీద కేసులు కూడా పెట్టారన్నారు. అలాంటప్పుడు పరిటాల కుటుంబం ప్రమేయం ఎక్కడ ఉందని ఆమె ప్రశ్నించారు. ప్రకాష్ రెడ్డి ఇంటి వద్దకు కనీసం కుక్కలు కూడా పోలేదని.. వైసీపీ శ్రేణులను తన వైపు తిప్పుకునేందుకు పరిటాల కుటుంబాన్ని మధ్యలోకి లాగుతున్నారని అన్నారు. ప్రకాష్ రెడ్డి ట్రాప్‌లో పడితే వైసీపీ శ్రేణులు దెబ్బ తినే అవకాశం ఉందని ఆయన కుట్రలను ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలని అన్నారు. అధికారంలో ఉన్న సమయంలో పోలీసులను అడ్డం పెట్టుకుని మహిళలని కూడా చూడకుండా అక్రమ కేసులు పెట్టించారని మండిపడ్డారు. ఇప్పుడుఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా పరిటాల కుటుంబాన్ని లాగుతున్నారని, మరోసారి ఇలాంటివి జరిగితే ప్రకాష్ రెడ్డిపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాల్సి ఉంటుందని ఎమ్మెల్యే సునీత హెచ్చరించారు.

### బళ్లారి, గుండ్లపల్లి రోడ్డును..

## జాతీయ రహదారిగా అభివృద్ధి చేయాలి

**కేంద్రమంత్రికి సీమ ఎంపీల వినతి**



అనంతపురం, (చైతన్యరథం): బళ్ళారి - ఎన్.గుండ్ల పల్లి ప్రధాన రోడ్డును జాతీయ రహదారిగా గుర్తిస్తూ అభివృద్ధి చేయాలని కేంద్ర రవాణా మంత్రిత్వశాఖ కార్యదర్శి ఉమా శంకర్‌కు జిల్లా ఎంపీలు బికే పార్థసారథి, అంబికా లక్ష్మీ నారాయణలతో కలిసి విజ్ఞప్తి చేశారు. కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాలను కలిపే ఈ అంతరాష్ట్ర రహదారిపై నిత్యం భారీ వాహనాల రాకపోకల రద్దీ అధికంగా ఉంది. ముఖ్యంగా బళ్ళారి, రాయదుర్గం ప్రాంతంలో ఇనుప ఖనిజ సంబంధిత పరిశ్రమలు, ఇతరత్రా భారీ పరిశ్రమలకు చెందిన పెద్ద వాహనాలు, కంటయినర్లు వందల సంఖ్యలో వెళుతుంటాయి. కర్నాటకలోని బళ్ళారి నగరం నుండి ఆంధ్ర పరిధిలోని ఉద్దేహాళ్, బొమ్మనహాళ్, కనేకల్లు, కళ్యాణదుర్గం మీదుగా తిరిగి కర్ణాటకలోని పావగడ, తుమకూరు ప్రధాన పట్టణాలకు వెళ్ళడానికి ఈ రహదారే కీలకమని వివరించారు. ఎంపీల వెంట మాజీ మంత్రి, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కూడా పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



కడప, (చైతన్యరథం): నియోజకవర్గంలో 20 మంది లబ్ధిదారులకు రూ.19,94 591/- విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) చెక్కులన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందన్నారు.. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని పక్కనపెట్టి ప్రజలను పీడించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు డబ్బులను అందజేసి వారికి ఆపదలో అండగా నిలుస్తున్నామన్నారు. అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకుంటే సాయం అందుతుందన్నారు.



## బీసీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ

**- శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**

నార్పల, (చైతన్యరథం): నార్పల మండల కేంద్రం లోని ప్రభుత్వ బాలికల బీసీ వసతి గృహాన్ని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులు పడుతున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థుల మౌలిక సదుపాయాలలో విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. హాస్టల్‌కు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే కూటమి ప్రభుత్వం తరపున పరిష్కరిస్తామని తెలియజేశారు.

# మాఘ పూర్ణిమ వేళ కుంభమేళాకు పోటెత్తిన భక్తులు



- హెలికాప్టర్లతో పూలవర్షం
- కోటికి చేరుతున్న సందర్శకుల సంఖ్య

మాఘ పూర్ణిమ సందర్భంగా ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళా భక్తజన సంద్రమయింది. లక్షలాదిగా తరలివస్తున్న భక్తులతో త్రివేణీ సంగమంలో ఘాట్‌లన్నీ కిటకిటలాడుతున్నాయి. బుధవారం ఉదయం 6 గంటల సమయానికి 73 లక్షలకుపైగా యాత్రికులు పుణ్యస్నానాలు చేశారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ పుణ్యస్నానాలు చేసినవారి సంఖ్య 46.25 కోట్లు దాటిందని ప్రకటించింది.

మాఘపూర్ణిమ పర్వదినం సందర్భంగా మంగళవారం నుంచి కొనసాగుతున్న భక్తుల రద్దీ, బుధవారం నాటికి మరింత పెరిగిపోయింది. నిర్వాహకులు భక్తులపై హెలికాప్టర్ నుంచి పూలవర్షం కురిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ లఖ్‌నవూ నుంచి ఏర్పాట్లను, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాలను మాత్రమే ఉపయోగించాలని మహాకుంభమేళా పరిపాలన యంత్రాంగం భక్తులను అభ్యర్థించింది.

మాఘపూర్ణిమ స్నానంతో నెలరోజుల దీక్షకు కల్పవాసీలు ముగింపు పలికారు. ఉదయం 6 గంటలకు వరకూ 10 లక్షల మంది కల్పవాసీలు సహా 73.60 లక్షల మందికిపైగా త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసినట్లు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. మాఘ పూర్ణిమ సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లోకి వాహనాల ప్రవేశాన్ని నిషేధించిన పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. వసంత పంచమి కంటే ఎక్కువగా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు కుంభ్ ఎసెస్పీ రాజేష్ ద్వివేది చెప్పారు. రద్దీ నిర్వహణ క్లిష్టంగా ఉన్న ప్రదేశాలలో ప్రత్యేక పోలీసు బలగాలను మోహరించినట్లు ప్రయాగ్‌రాజ్ ఏడీజీ భానుభాస్కర్ తెలిపారు. టోల్ ప్లాజాలు, పొరుగు జిల్లాల అధికారుల నుంచి కుంభమేళాకు వచ్చే వాహనాల సంఖ్యను సేకరించి అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

ఇక రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీ, కుటుంబ సమేతంగా మంగళవారం మహా కుంభమేళాలో పాల్గొన్నారు. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమంలో ముకేశ్ అంబానీతో పాటు కుటుంబ సభ్యులు కూడా పుణ్యస్నానం ఆచరించారు. అరైల్‌లోని పరమార్థ్ త్రివేణి పుష్ప్‌లో జరిగిన యజ్ఞంలో ఆయన కుటుంబంతో కలిసి పాల్గొన్నారు. తదుపరి పారిశుద్ధ్య కార్మికులు, పడవలు నడిపేవారికి అంబానీ కుటుంబం లైఫ్‌జాకెట్లు, స్వీట్లు, పండ్లు, హైజీన్ కిట్లతో పాటు బహుమతులను అందించింది.

# ఎన్నికల్లో ఉచిత హామీలపై సుప్రీం ఆగ్రహం

## ప్రజలను పరాన్నజీవులను చేయొద్దు - అభివృద్ధిలో భాగం కానివ్వండి



ఉచితాల పేరుతో ఎన్నికల్లో రాజకీయ పక్షాలు హామీలు ఇవ్వడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉచితాలు ఇవ్వడం ద్వారా ప్రజలను పరాన్నజీవులుగా మారుస్తున్నారని ఆక్షేపించింది. పట్టణ ప్రాంతాల్లోని నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణలో జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది.

**'వారిని అభివృద్ధిలో భాగం చేయండి'**

ఎన్నికలకు ముందు ఉచిత హామీలను ప్రకటించడాన్ని అత్యున్నత ధర్మాసనం తప్పుపట్టింది. ఉచిత రేషన్, ఉచితంగా నగదు ఇస్తున్న దున ప్రజలు పని చేయడానికి ఇష్టపడటం లేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఉచితాలతో ఏ పనీ చేయకుండానే భోజనం, డబ్బు సంపాదిస్తున్నారని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పేదల పట్ల శ్రద్ధ చూపడాన్ని సమర్థిస్తున్నప్పటికీ ఈ పథకాల ద్వారా లబ్ధిదారులను సమాజంలో ప్రధాన స్రవంతిలో కలపకుండా పరాన్నజీవులుగా మారుస్తున్నామని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. అలాంటి వారికి పని కల్పించినపుడే దేశాభివృద్ధికి దోహదపడతారని వ్యాఖ్యానించింది.

**ఉచిత పథకాలతో కూలీలు కరవయ్యారు!'**

దేశంలో పని దొరికితే చేయడానికి ఇష్టపడకుండా ఉండేవారు చాలా తక్కువ అని పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వ్యాఖ్యానించారు. దీనిని సుప్రీం ధర్మాసనం తీవ్రంగా ఆక్షేపించింది. మీరు నాణేనికి ఒకవైపే చూస్తున్నారని జస్టిస్ గవాయ్ అసహనం వ్యక్తం చేశారు. తాను వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చానని చెప్పిన ఆయన ఉచిత పథకాల కారణంగా మహారాష్ట్రలో పొలం పనులకు కూలీలు దొరకడం లేదని గుర్తుచేశారు.

ధర్మాసనం అసహనం వ్యక్తం చేసిన క్రమంలో పట్టణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కోసం కేంద్రం కృషి చేస్తోందని, పట్టణ ప్రాంత పేదలకు ఇళ్లు కట్టించేందుకు యత్నిస్తోందని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి కోర్టుకు తెలిపారు. ఇందుకు స్పందించిన ధర్మాసనం పట్టణాల్లో పేదరిక నిర్మూలనకు ఎంత సమయం పడుతుందో కేంద్రం నుంచి తెలుసుకుని చెప్పాలని అటార్నీ జనరల్‌ను ఆదేశించింది. ఇళ్లు లేని పేదల వివరాలను తమకు సమర్పించాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది.

# ప్రధాని మోదీ విమానానికి ఉగ్ర బెదిరింపులు

**- అప్రమత్తమైన భద్రతా యంత్రాంగం**



ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రయాణిస్తున్న విమానానికి ఉగ్ర బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. మోదీ విమానాన్ని లక్ష్యంగా చేసుకొని ఉగ్రదాడి జరగొచ్చుని తమకు సమాచారం వచ్చినట్లు ముంబయి పోలీసులు వెల్లడించారు. "ఫిబ్రవరి 11వ తేదీన ముంబయి పోలీసు కంట్రోల్ రూమ్కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. విదేశీ పర్యటనలో ఉన్న మోదీ విమానంపై ఉగ్రవాదులు దాడి జరగొచ్చు అని అవతలి వ్యక్తి బెదిరించారు. సమాచారంలో ఉన్న తీవ్రత దృష్ట్యా మేం వెంటనే ఇతర దర్యాప్తు సంస్థలను అప్రమత్తం చేశాం. కాల్ చేసిన వ్యక్తి ఎవరనే దానిపై దర్యాప్తు చేపట్టాం" అని ముంబయి పోలీసులు వెల్లడించారు. దర్యాప్తు అనంతరం ఫోన్ కాల్ చేసిన వ్యక్తిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని ప్రాథమికంగా తెలుస్తోందని పోలీసులు వెల్లడించారు. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.

ప్రధాని మోదీ సోమవారం నాలుగు రోజుల విదేశీ పర్యటనకు బయల్దేరారు. ప్రస్తుతం ఫ్రాన్స్‌లో ఉన్న ఆయన కృత్రిమ మేధ కార్యాచరణ సదస్సులో పాల్గొన్నారు. పారిస్ పర్యటనను ముగించుకొని అక్కడ నుండి అమెరికా బయల్దేరనున్నారు. రెండు రోజుల పాటు అగ్రరాజ్యంలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా అమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో భేటీ కానున్నారు.

# అసహజ లైంగిక చర్య నేరం కాదు: హైకోర్టు

భార్య మైనర్ కాకపోతే ఆమె అనుమతి లేకుండా లైంగిక, అసహజ లైంగిక చర్యలు నేరం కాదని ఛత్తీస్‌గఢ్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. అత్యాచారం, ఇతర ఆరోపణలపై కింది కోర్టు దోషిగా నిర్ధారించిన ఒక వ్యక్తిని నిర్దోషిగా పేర్కొంది. అతడ్ని వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని కోర్టు ఆదేశించింది. 2017 డిసెంబర్ 11న బస్తర్ జిల్లాలోని జగదల్‌పూర్‌కు చెందిన వ్యక్తిపై అతని భార్య పలు ఆరోపణలు చేసింది. తన అంగీకారం లేకుండా అసహజ శృంగారం చేశాడని, దీంతో కడుపులో నొప్పిగా ఉండటంతోపాటు అనారోగ్యం పాలైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పరిస్థితి సీరియస్‌గా ఉన్న ఆమె ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు ఈ మేరకు మరణ వాంగ్మూలం ఇచ్చింది. అనారోగ్యంతో అదే రోజు మరణించింది.

కాగా, ఆ మహిళ స్టేట్‌మెంట్ ఆధారంగా ఆమె భర్తను పోలీసులు అరెస్ట్ చేశారు. 2019 ఫిబ్రవరి 11న జగదల్‌పూర్‌లోని అదనపు సెషన్స్ (ఫాస్ట్ ట్రాక్ కోర్టు) జడ్జి ఆ వ్యక్తిని దోషిగా నిర్ధారించారు. పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధించారు. దీంతో కోర్టు తీర్పును బిలాస్‌పూర్‌లోని హైకోర్టులో ఆ వ్యక్తి సవాల్ చేశాడు. అతనికి వ్యతిరేకంగా చట్టపరంగా ఆమోదయోగ్యమైన ఆధారాలు లేవని ఆ వ్యక్తి తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. బాధితురాలి వాంగ్మూలం ఆధారంగానే దిగువ కోర్టు దోషిగా నిర్ధారించి జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

మరోవైపు ఆ మహిళ మొదటి ప్రసవం తర్వాత పైల్స్‌తో బాధపడుతున్నదని, దీని కారణంగా ఆమెకు రక్తస్రావం, కడుపులో నొప్పి వచ్చేదని న్యాయవాది కోర్టుకు వివరించారు. ఇద్దరు సాక్షుల వాంగ్మూలాలను ట్రయల్ కోర్టు పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు. అయితే ఆ అప్పీల్‌ను తిరస్కరించాలని ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదించారు. కాగా, ఐపీసీలోని 375, 376, 377 సెక్షన్లను హైకోర్టు పరిశీలించింది. 375 సెక్షన్‌కు సవరించిన నిర్వచనం దృష్ట్యా, భార్యాభర్తల మధ్య ఐపీసీ 377 సెక్షన్ కింద నేరానికి స్థానం లేదని, దానిని అత్యాచారంగా నిరూపించలేమని కోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తిని నిర్దోషిగా ప్రకటించింది. అతడ్ని జైలు నుంచి విడుదల చేయాలని ఆదేశించింది. గత ఏడాది నవంబర్ 19న రిజర్వ్ చేసిన ఈ తీర్పును ఫిబ్రవరి 10వ తేదీన జస్టిస్ నరేంద్ర కుమార్ వెలువరించారు.

# షిండేకు శరద్ పవార్ సత్కారం.. ఉద్ధవ్ టీం ఆగ్రహం

మహారాష్ట్ర మాజీ సీఎం, ప్రస్తుత డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేను ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనను పొగిడారు. దీనిపై ఉద్ధవ్ ఠాక్రే శివసేన వర్గం మండిపడింది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి (ఎంవీఏ)లో విభేదాలు మరింతగా పెరిగినట్లు కనిపిస్తున్నది. ఫిబ్రవరి 11వ తేదీన జరిగిన 98వ అఖిల భారత మరాఠీ సాహిత్య సదస్సు సందర్భంగా డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేకు 'మహద్జీ షిండే రాష్ట్ర గౌరవ్ పురస్కార్' అవార్డును శరద్ పవార్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎంగా ఉన్నప్పుడు షిండే పరిపాలన, అభివృద్ధి విధానాన్ని ఆయన ప్రశంసించారు. తన సొంత జిల్లా సతారా నుంచి ఒకరు ముఖ్యమంత్రి కావడం పట్ల శరద్ పవార్ సంతోషం వ్యక్తం చేశారు.

కాగా, శివసేన విభజనకు కారణమైన షిండేను శరద్ పవార్ సత్కరించడం పట్ల శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ పార్టీ అధికార ప్రతినిధి సంజయ్ రౌత్ దీనిపై మాట్లాడారు.



షిండేను సత్కరించడం హోంమంత్రి అమిత్ షాను సత్కరించడం లాంటిదని విమర్శించారు. 'రాజకీయాల్లో కొన్ని విషయాలను నివారించాలి. నిన్న శరద్ పవార్ షిండేను సత్కరించలేదు. అమిత్ షాను ఆయన సత్కరించారు. ఇది మా భావన. మీ ఢిల్లీ రాజకీయాలు మాకు అర్థం కాలేదు. కానీ మేం కూడా రాజకీయాలను అర్థం చేసుకున్నాం' అని అన్నారు.

# అందరి దృష్టీ వాషింగ్‌టన్ పర్యటనపైనే

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ - రెండు రోజుల టూర్‌లో కీలక అంశాలపై చర్చ

– చర్చకు రానున్న వాణిజ్యం, సాంకేతికత బదిలీ, రక్షణ రంగ ఉత్పత్తుల కొనుగోళ్లు, అక్రమ వలసలు, హెచ్1బీ వీసా అంశాలు!

అమెరికా అధ్యక్ష పగ్గాలను డొనాల్డ్ ట్రంప్ రెండోసారి చేపట్టిన తర్వాత తొలిసారి ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశం వెళ్తున్నారు. ఈ పర్యటనలో సాంకేతికత, వాణిజ్యం, రక్షణ, ఇంధన, ప్రపంచ భద్రతా సవాళ్లు తదితర అంశాలపై ఇరుదేశాల మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా అధికారం చేపట్టిన తర్వాత వాణిజ్య యుద్ధానికి ట్రంప్ తెరలేపారు. చైనా ఉత్పత్తులపై 10 శాతం అదనపు సుంకాలు విధించారు. అమెరికాకు దిగుమతి అయ్యే స్టీల్, అల్యూమినియంపై 25 శాతం సుంకాలు విధించారు. స్టీల్, అల్యూమినియంను భారత్ కూడా అమెరికాకు ఎగుమతి చేస్తోందని సుంకాల ప్రభావం మన దేశంపైనా ఉంటుందని మాజీ దౌత్యవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇరాన్‌లోని చాబహార్ పోర్టుపై అమెరికా ఆంక్షలు కూడా మోదీ, ట్రంప్ మధ్య చర్చకు వచ్చే అవకాశం ఉంది.

"స్టీల్, అల్యూమినియం దిగుమతులపై ట్రంప్ 25 శాతం సుంకాలు విధించినట్లు మనం వార్తల్లో చూస్తున్నాం. ఈ రెండింటినీ భారత్ కూడా అమెరికాకు ఎగుమతి చేస్తోంది. ఇరాన్‌పై ఒత్తిడి పెంచేందుకు చాబహార్ పోర్టుపైనా ట్రంప్ ఆంక్షలు విధించారు. అది కూడా భారత్‌పై ప్రభావం చూపుతుంది. మధ్యఆసియా, అఫ్గానిస్థాన్, భారత్ మధ్య కనెక్టివిటీకి చాబహార్ పోర్టు ఎంతో కీలకం. ఇవన్నీ ట్రంప్‌తో మోదీ భేటీలో చర్చకు వస్తాయని నేను భావిస్తున్నాను."

*–అనిల్ త్రిగుణాయత్, మాజీ దౌత్యవేత్త*

### అమెరికా–భారత్ వాణిజ్య సంబంధాలు

భారత్–అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలే ట్రంప్–మోదీ మధ్య చర్చల్లో కీలక అంశం కానున్నాయి. గతంలో అమెరికా ఉత్పత్తులపై భారత్ అధిక సుంకాలు విధిస్తోంది అని ట్రంప్ ఆరోపించారు. అయితే మోదీ అమెరికా పర్యటనకు ముందే లగ్జరీ కార్లు, మోటారు సైకిళ్ల సహా కొన్ని దిగుమతులపై భారత్ టారిఫ్‌లు తగ్గించింది.

"మరిన్ని సుంకాలను విధిస్తానని ట్రంప్ చెబుతున్నారు. అది వాణిజ్య



లోటు భర్తీ కోసం కాదు– అమెరికాకు ఆదాయాన్ని సృష్టించడానికి, సరిహద్దు పన్ను కోసం తనకు ఆదాయాన్ని సృష్టించుకోవడానికి. కాబట్టి అది రక్షణాత్మకమైనది. అదే సమయంలో అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ తనకు తాను రక్షించుకోవాలి. భారత్‌లో పరిశ్రమలను రక్షించుకోవాలి. అది సాధారణం. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనల ప్రకారమే భారత్ నడుచుకుంటోంది."

*–అనిల్ త్రిగుణాయత్, మాజీ దౌత్యవేత్త*

### కలిసికట్టుగా ఉగ్రవాద వ్యతిరేక పోరు

ఇండో పసిఫిక్ ప్రాంతంలో భద్రత, ఉగ్రవాద వ్యతిరేక పోరుపై కూడా ట్రంప్–మోదీ మధ్య చర్చలు జరగనున్నాయి. తమ రక్షణ రంగ ఉత్పత్తులను కొనేలా భారత్‌పై అమెరికా ఒత్తిడి పెంచుతోంది. భారత్‌కు ఎఫ్–35 యుద్ధ విమానాలను అమ్మాలని చూస్తోంది. సంయుక్త సైనిక విన్యాసాలను మరింత విస్తరించాలని భారత్–అమెరికా భావిస్తున్నాయి. సాంకేతికత బదిలీ ఒప్పందాలపై చర్చించనున్నాయి. చైనా నుంచి ముప్పు పొంచి ఉన్న వేళ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవాలని భారత్–అమెరికా యోచిస్తున్నాయి.

"ఒప్పందాలను కుదుర్చుకోవడంలో ట్రంప్ నేర్పరి. ట్రంప్ ప్రధాన లక్ష్యం సుంకాల ద్వారా భారత్‌పై ఒత్తిడి తీసుకురావడం. తద్వారా అమెరికాకు చెందిన మరిన్ని రక్షణ పరికరాలను భారత్ కొనుగోలు చేసేలా చేయడం. రానున్న ఆరు నుంచి 8 నెలల కాలంలో భారత్–అమెరికా మధ్య కొన్ని పెద్ద రక్షణ ఒప్పందాలు జరగనున్నాయని నేను భావిస్తున్నాను."

*– భాస్వతి ముఖర్జీ, మాజీ దౌత్యవేత్త*

### హెచ్1బీ వీసాలు

అక్రమ వలసదారులు, హెచ్1బీ వీసాల అంశం మోదీ–ట్రంప్ మధ్య చర్చల్లో మరో ప్రధాన అంశం కానుంది. అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించిన 100 మందికిపైగా భారతీయులను ఇటీవల సైనిక విమానంలో అమెరికా తిప్పి పంపింది. భారతీయులకు అమెరికా వీసాలను తగ్గించనుందని వార్తలు వినిపిస్తున్న వేళ అలాంటివి జరగకుండా ట్రంప్‌తో మోదీ చర్చించే అవకాశం ఉంది. హెచ్1బీ వీసాలు, విద్యార్థి వీసాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రంప్‌తో మోదీ సంప్రదింపుల జరపవచ్చు.

"హెచ్1బీ వీసా అంశం భారత్‌కు చాలా ముఖ్యమైనది. అమెరికాలో అనేక భారతీయ సంస్థలు పని చేస్తున్నాయి. అమెరికా కంపెనీలు కూడా భారత్ నుంచి ఐటీ ఉద్యోగులను కోరుకుంటున్నాయి. తొలుత హెచ్1బీ వీసాలను రద్దు చేస్తానని ట్రంప్ అన్నారు. కానీ ఇప్పుడు అమెరికాలోకి వచ్చి పని చేయడానికి తెలివైన వ్యక్తులు కావాలని అంటున్నారు. భారత ఉద్యోగులను కూడా ట్రంప్ మెచ్చుకున్నారు. అమెరికా రాజకీయాలు, వ్యాపారాల్లో కీలకమైన వ్యక్తి ఎలాన్ మస్క్‌తో మాట్లాడినప్పుడు కూడా ట్రంప్ ఇదే మాట అన్నారు."

*–ఖమర్ అఘా, రక్షణ నిపుణుడు*

భారత్–అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలే కాకుండా భౌగోళిక రాజకీయ పరిస్థితులపై కూడా ట్రంప్–మోదీ చర్చించనున్నారు. అమెరికాతో దౌత్య సంబంధాలను మెరుగుపర్చుకుంటూనే, అమెరికాకు గిట్టని రష్యా, ఇరాన్‌తో భారత్‌కు మెరుగైన సంబంధాలు ఉండటం, ఆంక్షలు, ఉమ్మడి ఆందోళనలు ఈ సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉంది.

# పరస్పర సహకారం అనివార్యం

**భారత్–ఫ్రాన్స్ ఏకాభిప్రాయం**



ఫ్రాన్స్‌లోని మార్సెయిల్లో భారత అమరవీర సైనికులకు ప్రధాని మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ నివాళులు అర్పించారు. ఫ్రాన్స్‌లోని మార్సెయిల్లో భారత నూతన కాన్సులేట్‌ను ప్రధాని మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. అంతకు ముందు మేక్రాన్‌తో కలిసి భారత అమరవీరులకు మోదీ నివాళులు అర్పించారు. మొదటి ప్రపంచ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన భారత సైనికుల త్యాగాలకు గుర్తుగా గతంలో ఆ దేశ ప్రభుత్వం మార్సెయిల్ ప్రాంతంలో యుద్ధ స్మారకం నిర్మించింది. కామన్వెల్త్ వార్ గ్రేవ్స్ కమిషన్ దీని నిర్వహణ బాధ్యతలు తీసుకుంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగినట్లు పీఎంఓ వెల్లడించింది. ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ, ప్రాంతీయ సమస్యలపై చర్చలు జరిపినట్లు పేర్కొంది. సాంకేతికత, రక్షణ, పౌర అణుఇంధనం, అంతరిక్షం తదితర రంగాల్లో పరస్పరం సహకరించుకోవాలని అంగీకారానికి వచ్చినట్లు సమాచారం.

ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ మంగళవారం పారిస్ వేదికగా జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి సహ అధ్యక్షుడిగా వ్యవహరించారు. పలు దేశాల అధినేతలు, టెక్ రంగ నిపుణులను ఉద్దేశించి ప్రసంగించారు. నేటితో ఇదిలావుండగా ఫ్రాన్స్ పర్యటనను ముగించుకొని ప్రధాని మోదీ సాయంత్రానికి అమెరికాకు చేరుకుంటారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అవుతారు. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి భేటీ కానున్న ప్రధాని మోదీ, పలు అంశాలపై చర్చలు జరిపే అవకాశముంది. పలు దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో మోదీ అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# హసీనా సర్కార్‌పై ఐరాసా ఆభాండాలు



బంగ్లాదేశ్ నిరసనకారుల హత్యల వెనుక షేక్ హసీనా ప్రభుత్వ హస్తం ఉందని ఐరాస తీవ్ర వ్యాఖ్యలు చేసింది. బంగ్లాదేశ్‌లో మాజీ ప్రధాని షేక్ హసీనా హయాంలోని అప్పటి ప్రభుత్వంపై ఐక్యరాజ్యసమితి సంచలన వ్యాఖ్యలు చేసింది. అధికారం చేజారకూడదనే ఉద్దేశంతో నిరసనకారులను హత్య చేసినట్లు, దాడులు జరిపినట్లు పేర్కొంది. అవి మానవత్వానికి వ్యతిరేకంగా జరిగిన నేరాలని అభివర్ణించింది. ఐరాస స్పందనను అంతర్జాతీయ మీడియా కథనాలు ప్రచురించాయి. 2024లో జులై, ఆగస్టు నెలల్లో జరిగిన ఘటనలకు సంబంధించిన విచారణ ఆధారంగా ఈ వ్యాఖ్యలు చేసినట్లు పేర్కొన్నాయి. ఆ సమయంలో సుమారు 1400 మంది ఆందోళనకారులు చనిపోయినట్లు వెల్లడించాయి.

రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో అప్పటి ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆందోళనలు తీవ్రంగా ఉండటంతో ఆమె దేశం విడిచి, భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్నారు. ఆమె రాజీనామాతో బంగ్లాలో అవామీ లీగ్ ప్రభుత్వం పడిపోయింది. ప్రస్తుతం మహమ్మద్ యూనస్ సారథ్యంలో తాత్కాలిక ప్రభుత్వం కొనసాగుతోంది.

ప్రస్తుతం హసీనాపై పలు కేసులు నమోదయ్యాయి. బంగ్లాదేశ్‌కు చెందిన అంతర్జాతీయ క్రైమ్ ట్రైబ్యునల్ గతంలో అరెస్టు వారెంట్ జారీ చేసింది. ఆమెతోపాటు పలువురు మాజీ క్యాబినెట్ మంత్రులు, సలహాదారులు, మిలటరీ అధికారులపైనా అరెస్టు వారెంట్లు జారీ అయ్యాయి. ఆమెను ఎలాగైనా స్వదేశానికి రప్పించేందుకు బంగ్లా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది.

# రష్యాతో చర్చలకు ట్రంప్ చొరవ తీసుకోవాలి: జెలెన్ స్కీ



రష్యా ఉక్రెయిన్ భూభాగాలను విడిచిపెడితే తమ అధీనంలో ఉన్న కుర్స్కును అప్పగిస్తామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ పేర్కొన్నారు. రష్యాతో భూభాగ మార్పిడికి తాము సిద్ధమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ పేర్కొన్నారు. అయితే రష్యా ఉక్రెయిన్ భూభాగాలను విడిచిపెడితే తమ అధీనంలో ఉన్న కుర్సు వారికి అప్పగిస్తామని షరతు పెట్టారు. వాటిలో ఏ భూభాగాలను తిరిగి తీసుకుంటారని మీడియా అడగ్గా తమ భూభాగాలన్నీ ముఖ్యమైనవే అన్నారు. ఏవి తిరిగి తీసుకోవాలనే విషయంపై చర్చల అనంతరం నిర్ణయం తీసుకుంటామని, అప్పటివరకు చూద్దామని బదులిచ్చారు. తాము అనుకున్నది జరగాలంటే రష్యా–ఉక్రెయిన్ల మధ్య చర్చలు జరిగేలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కృషి చేయాలని కోరారు. ఇందుకుగాను అమెరికాకు చెందిన సంస్థలకు ఉపయోగపడే పునర్నిర్మాణ ఒప్పందాలు చేసుకుంటున్నామని జెలెన్స్కీ అన్నారు. తమవద్ద అరుదైన ఖనిజ నిల్వలు అధికంగా ఉన్నాయని.. వాటివల్ల అమెరికా కంపెనీలకు లాభాలు చేకూరుతాయని తెలిపారు. ఉక్రెయిన్లోనూ ఉద్యోగాలు సృష్టించవచ్చని తెలిపారు. 2014లో రష్యా క్రిమియాను స్వాధీనం చేసుకుంది. అనంతరం డోనెస్క్, ఖేర్సన్, లుహాన్స్క్, జాపోరిజ్జియా ప్రాంతాలను తన అదుపులోకి తీసుకుంది. అయినప్పటికీ వాటిపై మాస్కోకు పూర్తి నియంత్రణ లేదు. రష్యా– ఉక్రెయిన్ల మధ్య యుద్ధాన్ని ఆపేస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే పలుమార్లు పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇటీవల ట్రంప్ మాట్లాడుతూ ఉక్రెయిన్ ఏదోరోజు రష్యాలో భాగం కావొచ్చు.. కాకపోవచ్చు అని పేర్కొన్నారు. రష్యా–ఉక్రెయిన్ల మధ్య పోరాటాన్ని ఆపేందుకు ప్రయత్నిస్తున్న తన రాయబారి కీత్ కెల్లాగ్ను త్వరలో కీవ్కు పంపనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇక, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వచ్చేవారం మ్యూనిచ్లో జెలెన్స్కీతో భేటీ అవుతారని అక్కడి అధికారి తెలిపారు. ఇదిలాఉండగా ఇటీవల పుతిన్‌తో తాను ఫోన్లో మాట్లాడానని ట్రంప్ స్వయంగా తెలిపారు. యుద్ధం కారణంగా అమాయక ప్రజలు చనిపోవడం ఆపాలని పుతిన్ కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు ఉక్రెయిన్‌కు అమెరికా చేస్తున్న సాయానికి 500 మిలియన్ డాలర్ల డీల్‌ను ప్రతిపాదించగా, దీనికి వారు సైతం అంగీకరించారన్నారు. తమకు ఖనిజాలు లభిస్తే ఆ దేశానికి అవసరమైన వాటిని అందిస్తామన్నారు.

స్పోర్ట్స్

చైతన్యరథం



## టీమిండియా ఆల్‌రౌండ్ షో..

# ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ క్లీన్‌స్వీప్




● శుభమన్ గిల్ శతకం ● 3-0తో సిరీస్ కైవసం భారత్.. ● 142 పరుగుల తేడాతో ఘన విజయం

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. అహ్మదాబాద్ వేదికగా బుధవారం ఏకపక్షంగా సాగిన మూడో వన్డేలో టీమిండియా 142 పరుగుల భారీ తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో సగర్వంగా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 బరిలోకి దిగనుంది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 356 పరుగులకు ఆలౌటైంది. శుభ్‌మన్ గిల్ (102 బంతుల్లో 14 ఫోర్లు, 3 సిక్స్‌లతో 112) శతకంతో చెలరేగగా.. విరాట్ కోహ్లీ(55 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 52), శ్రేయస్ అయ్యర్(64 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 78) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్(4/64) నాలుగు వికెట్లు తీయగా.. మార్క్ వుడ్(2/45) రెండు వికెట్లు పడగొట్టాడు. సకీబ్ మహ్మూద్, గస్ అట్కిన్సన్, జోరూట్ తలో వికెట్ తీసారు.

తేలిపోయిన ఇంగ్లండ్..

అనంతరం లక్ష్యచేధనకు దిగిన ఇంగ్లండ్ 34.2 ఓవర్లలో 214 పరుగులకు కుప్పకూలి ఓటమిపాలైంది. టామ్ బాంటన్(41 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 38), గస్ అట్కిన్సన్(19 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 38) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ తీసారు.

### చెలరేగిన ఓపెనర్లు..

భారీ లక్ష్యచేధనకు దిగిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు మెరుగైన ఆరంభాన్ని అందించారు. ఓపెనర్ల దూకుడైన బ్యాటింగ్‌తో ఇంగ్లండ్ 6 ఓవర్లలోనే 60 పరుగులు చేసింది. కానీ అర్ష్‌దీప్ సింగ్ వరుస ఓవర్లలో బెన్ డకెట్(34), ఫిల్ సాల్ట్(23) పెవిలియన్ చేర్చాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 60 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. టామ్ బాంటన్ సైతం భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. జోరూట్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిర్మించే ప్రయత్నం చేశాడు. కానీ అతన్ని కుల్దీప్ యాదవ్ ఔట్ చేయగా.. జోరూట్‌ను అక్షర్ పటేల్ క్లీన్ బౌల్డ్ చేశాడు.



### దెబ్బతీసిన హర్షిత్ రాణా..

హ్యారీ బ్రూక్, జోస్ బట్లర్‌లను వరుస ఓవర్లలో హర్షిత్ రాణా క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో ఇంగ్లండ్ 161 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. లివింగ్ స్టోన్(9)ను సుందర్ పెవిలియన్ చేర్చగా.. ఆదిల్ రషీద్, మార్క్ వుడ్(9)లను హార్దిక్ పాండ్యా వరుస ఓవర్లలో పెవిలియన్ చేర్చాడు. ఓ వైపు వికెట్లు పడుతున్నా.. మరోవైపు గస్ అట్కిన్సన్ పోరాడాడు. అతన్ని అక్షర్ పటేల్ క్లీన్ బౌల్డ్ చేసి భారత విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

### మెగా టోర్నీకి రెడీ..

ఫిబ్రవరి 19 నుంచి పాకిస్థాన్ వేదికగా హైబ్రిడ్ మోడల్‌లో జరిగే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి టీమిండియా అన్నివిధాల సిద్ధమైంది. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా మేనేజ్‌మెంట్ చక్కగా వాడుకుంది. ముఖ్యంగా కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఫామ్‌లోకి రావడం జట్టుకు కొండంత బలాన్నిచ్చింది. బౌలర్లు చక్కగా ప్రదర్శన చేశారు. వెన్నుగాయంతో జస్‌ప్రీత్ బుమ్రా దూరమైనా.. అతని స్థానంలో ఎంపికైన హర్షిత్ రాణా ఇంగ్లండ్‌తో సిరీస్‌లో మెరుగ్గా రాణించాడు. తన పేస్‌తో ఇంగ్లండ్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు.

## శుభమన్ గిల్ ఆల్ టైమ్ రికార్డ్..

టీమిండియా వైస్ కెప్టెన్ శుభమన్ గిల్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఎవరికీ సాధ్యం కాని ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 2500 పరుగుల మైలురాయిని అందుకున్న క్రికెటర్‌గా గిల్ ఘతన సాధించాడు. తన 50వ వన్డే మ్యాచ్ లో ఈ ఫీట్ ను టచ్ చేశాడు. ఇంగ్లాండ్ తో జరుగుతోన్న ఆఖరి వన్డేలో ఈ రేర్ ఫీట్ ను అందుకున్నాడు. ఈ మ్యాచ్ లో 25 పరుగుల వ్యక్తి గత స్కోరు దగ్గర ఈ మార్క్ ను టచ్ చేశాడు. అంతకుముందు వన్డేల్లో అత్యంత వేగంగా 2500 పరుగులు సాధించిన బ్యాటర్ల జాబితాలో దక్షిణాఫ్రికా లెజండరీ ప్లేయర్ హాషీమ్ ఆమ్లా అగ్రస్థానంలో నిలిచాడు. ఇప్పుడు అతడి రికార్డునే శుభమన్ గిల్ అధిగమించాడు.

***వన్డే క్రికెట్ హిస్టరీలో ఇన్నింగ్స్ పరంగా అత్యంత వేగంగా 2500 పరుగులు సాధించిన ప్లేయర్స్ వీరే.***

*టీమిండియా ప్లేయర్ శుభ్‌మన్ గిల్ - (50 ఇన్నింగ్స్)*
*సౌతాఫ్రికా ప్లేయర్ హషీమ్ ఆమ్లా - (51 ఇన్నింగ్స్)*
*పాకిస్థాన్ ప్లేయర్ ఇమామ్ ఉల్ హక్ - (52 ఇన్నింగ్స్)*
*వెస్టిండీస్ ప్లేయర్ వివియన్ రిచర్డ్స్ - (56 ఇన్నింగ్స్)*
*ఇంగ్లాండ్ ప్లేయర్ జోనాథన్ ట్రాట్ - (56 ఇన్నింగ్స్)*

**మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో అరుదైన రికార్డు..**

ఈ మ్యాచ్‌లో గిల్ మరో రికార్డును కూడా అందుకున్నాడు. 51 బంతుల్లో అర్ధ శతకాన్ని బాదాడు. తద్వారా ఈ సిరీస్‌లో మూడో అర్ధ శతకాన్ని నమోదు చేశాడు. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లోనూ హాఫ్ సెంచరీలు బాదిన ప్లేయర్ల జాబితాలో చోటు దక్కించుకున్నాడు. గిల్ కన్నా ముందు దిలీప్ వెంగ్ సర్కార్ శ్రీకాంత్ (1982లో శ్రీలంకపై), (1985లో శ్రీలంకపై), మహమ్మద్ అజారుద్దీన్ (1993లో శ్రీలంక పై), ధోనీ (2019లో ఆస్ట్రేలియాపై), శ్రేయాస్ అయ్యర్ (2020లో న్యూజిలాండ్ పై),ఇషాన్ కిషన్ (2023లో వెస్టిండీస్‌పై),శుభ్‌మన్ గిల్(2025లో ఇంగ్లాండ్‌పై)ఈ ఘతనకు అందుకున్నారు.





చైతన్యరథం

# సినిమా

బ్లో అప్

కీర్తి సురేష్



## రామ్ చరణ్‌తో మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్



కలిసి ఉన్న ఫొటో ఒకటి ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతోంది. ఈ సందర్భంగా చరణ్‌తో నాటు నాటు స్టెప్పులు వేయాలని ఉందన్న అతడు.. ఆర్‌ఆర్‌ఆర్ స్టార్‌పై ప్రశంసలు కురిపించాడు. ఐఎస్పీఎల్ టీ10 ప్రారంభం సందర్భంగా ఈ ఇద్దరూ కలిశారు.

టీమిండియాలో ఒకప్పుడు మెరుపు ఫీల్డర్ గా, మిడిలార్డర్లో నమ్మదగిన బ్యాటర్ గా ఎదిగిన మహ్మద్ కైఫ్.. తాజాగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ను కలిశాడు. ఈ సందర్భంగా అతనితో దిగిన ఫొటోను ట్వీట్ చేశాడు. "అతన్ని కలిసినప్పుడు అతనితో నాటు నాటు స్టెప్ వేయాలని అనుకుంటారు. ఓ పెద్ద గ్లోబల్ సూపర్ స్టార్ కానీ చాలా సింపుల్ గా ఉంటారు. మా అందరినీ మీరు గర్వపడేలా చేశారు. మీకు మరిన్ని హిట్స్ లభించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని కైఫ్ పోస్ట్ చేశాడు.

ఐఎస్పీఎల్ టీ10 క్రికెట్ లీగ్ రెండో సీజన్ ప్రారంభోత్సవం సందర్భంగా ఈ ఇద్దరూ ఫొటోలకు పోజులిచ్చారు. ముంబైలోని దాదోజీ కొండేవ్ స్టేడియంలో ఈ టోర్నీ మొదలైంది. తన టీమ్ ఫాల్కన్ రైజర్స్ హైదరాబాద్ ను చీర్ చేసేందుకు అతడు ముంబై వెళ్లాడు. ఈ టీ10 టోర్నీ ఈవెంట్ కు సంబంధించిన ఫొటోలను చరణ్ కూడా తన ఇన్స్టాగ్రామ్ లో షేర్ చేశాడు.



## చిరుతో సినిమా నా కల

**- కల్కి డైరెక్టర్**

మెగాస్టార్ చిరంజీవి తో సినిమా చేయలని ఏ డైరెక్టర్ కి ఉండదు, సీనియర్ డైరెక్టర్ అయినా, కుర్ర అయినా, డెబ్యూ డైరెక్టర్ అయినా ప్రతి డైరెక్టర్ కి మెగాస్టార్ చిరు తో సినిమా చెయ్యాలనే కోరిక, కల ఉంటుంది. అదే మాదిరి కల్కి తో 100 కోట్లు కొల్లగొట్టిన నాగ్ అశ్విన్ కూడా చిరుతో సినిమా చెయ్యాలనే కల ఉందట.

నాగ్ అశ్విన్ అడగాలే కానీ ఎంతటి స్టార్ హీరోనైనా సినిమా చేయడానికి రెడీ అవుతారు. కానీ నాగ్ అశ్విన్ మాత్రం మెగాస్టార్ ను డైరెక్ట్ చేయడమనేది తన కలగా చెప్తున్నాడు. తాజాగా ఓ ఈవెంట్ లో పాల్గొన్న నాగ్ అశ్విన్ అక్కడికి గెస్ట్ గా వచ్చిన చిరుని చూసి ఈ విధమైన కామెంట్స్ చేసారు.

చిరంజీవి గారు తన ఫేవరెట్ హీరో, ఆయన్ని చూసే సినిమాల్లోకి వచ్చానని, అలాంటి ఆయనతో కలిసి ఇవాళ స్టేజ్ మీద నిల్చోవడం చాలా ఆనందంగా ఉందని, చిరంజీవి గారితో సినిమా చేయాలని ప్రతీ డైరెక్టర్కి ఉన్నట్టే తనకు కూడా ఆయనతో సినిమా చేయడం కల అని, ఆ కల ఎప్పుడు నెరవేరుతుందా అని ఎంతగానో వెయిట్ చేస్తున్నట్టు నాగ్ అశ్విన్ చెప్పగా..

దానికి చిరు త్వరగా కల్కి 2 పూర్తి చేసి వస్తే నేను రెడీ అంటూ నాగ్ అశ్విన్‌ని ఆటపట్టించారు.



## వారితో కలిసి పని చేయడం నాకెంతో సంతోషాన్నిచ్చింది: రష్మిక

హీరోయిన్ రష్మిక మందన్న తనతో కలిసి పనిచేసిన ప్రముఖ హీరోల గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. ఈ నెల 14న విడుదల కాబోతున్న ఛావా సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రష్మిక తన అనుభవాలను అభిమానులతో పంచుకుంది.

తాజా సినిమాల్లో విక్కీ కౌశల్ అల్లు అర్జున్ రణ్ బీర్ కపూర్లతో కలిసి పని చేయడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని చెప్పింది. ప్రతి ఒక్కరు మంచి వ్యక్తిత్వం కలిగిన వారు అని సహజంగా చాలా ఫ్రెండ్లీగా ఉంటారని వివరించింది. షూటింగ్ సమయంలో ఎవరికీ అసౌకర్యం కలగకుండా స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పే విధంగా వారు వ్యవహరించారని పేర్కొంది.

అల్లు అర్జున్ నటించడం గురించి మాట్లాడుతూ ఆయన ఎనర్జీకి తాను పూర్తిగా మ్యాచ్ అవుతానని ఇద్దరి మధ్య సహజమైన కెమిస్ట్రీ ఉన్నట్లు అనిపించిందని చెప్పింది. ఆయనతో స్క్రీన్పై కలిసి పనిచేయడం చాలా కంఫర్ట్ అనిపించిందని చెప్పింది.

రణ్ బీర్ కపూర్ గురించి చెప్పిన రష్మిక తమ ఇద్దరికీ నాన్సెన్స్ అనే విషయం అస్సలు ఇష్టముండదని షూటింగ్ సమయంలో కేవలం సినిమాల గురించే మాట్లాడతామని ప్రొఫెషనల్గా వ్యవహరించడమే తమ లక్ష్యమని చెప్పింది.

విక్కీ కౌశల్ విషయంలో అతను అసాధారణమైన వ్యక్తి అని రష్మిక ప్రశంసించింది. ఆయన వంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని తన కెరీర్లో లో ఆయనతో పని చేసిన అనుభవం మరిచిపోలేని ఒక గొప్ప జ్ఞాపకమని పేర్కొంది. వీరంతా తనకు మంచి సహోద్యోగులే కాకుండా గొప్ప వ్యక్తిత్వం ఉన్నవారన్న విషయాన్ని వెల్లడించింది.

## రూ.80కోట్ల వసూళ్లలో దుసుకుపోతున్న 'తండేల్'



అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన లేటెస్ట్ మూవీ 'తండేల్' ఇటీవల రిలీజ్ అయ్యి బాక్సాఫీస్ దగ్గర మంచి రెస్పాన్స్‌ను అందుకుంది. దర్శకుడు చందూ మొండేటి తెరకెక్కించిన ఈ రొమాంటిక్ డ్రామా మూవీకి పాజిటివ్ టాక్ రావడంతో ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లను రాబడుతోంది. నాగచైతన్య కెరీర్‌లోనే భారీ బడ్జెట్ మూవీగా 'తండేల్' తెరకెక్కింది.

ఇక ఈ సినిమాకు తొలి రోజు నుంచే మంచి వసూళ్లు వస్తుండటంతో చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేసింది. రిలీజ్ అయిన అన్ని చోట్ల ఈ చిత్రానికి సాలిడ్ వసూళ్లు వస్తుండటంతో 5 రోజుల్లోనే ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ.80.12 కోట్లు వసూలు చేసినట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది.

ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ సంగీతం మేజర్ అసెట్‌గా నిలిచిందని.. థియేటర్లలో ప్రేక్షకులు ఈ సినిమాలోని పాటలకు ఫిదా అవుతున్నారని.. ఇక నాగచైతన్య, సాయి పల్లవి కెమిస్ట్రీ కూడా ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ తీసుకొచ్చిందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ సినిమాను అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్ ప్రొడ్యూస్ చేశారు.

## భీకర యుద్ధానికి సిద్ధమైన విజయ్ దేవరకొండ

టాలీవుడ్ రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న లేటెస్ట్ మూవీ వీడీ12 అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్నాడు. ఇక ఈ సినిమా నుంచి సాలిడ్ అప్డేట్ అయితే ఇచ్చారు చిత్ర యూనిట్. ఈ సినిమాకు మేకర్స్ 'కింగ్‌డమ్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఇక దీనికి సంబంధించిన టీజర్‌ను తాజాగా విడుదల చేశారు.

మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ పవర్‌ఫుల్ వాయిస్ ఓవర్‌తో సాగిన కింగ్‌డమ్ టీజర్ ప్యూర్ గూస్‌బంప్స్ తెప్పించేలా ఉంది. ఈ సినిమాలోని మెయిన్ ప్లాట్‌ను ఈ టీజర్‌లో రివీల్ చేశాడు ఎన్టీఆర్.

తమ రాజు కోసం వెయిట్ చేస్తున్న ప్రజల కోసం విజయ్ దేవరకొండ ఎలాంటి భీకర యుద్ధానికి సిద్ధమవుతాడు అనేది ఈ సినిమా కథగా ఉండబోతున్నట్లు ఈ టీజర్ చూస్తే అర్థమవుతుంది. ఇక విజయ్ దేవరకొండ పాత్రను ఎలివేట్ చేసిన విధానం అయితే సూపర్ అని చెప్పాలి. టీజర్ చివర్లో విజయ్ దేవరకొండ చెప్పే 'అవసరమైతే మొత్తం తగలబెట్టేస్తా' అనే డైలాగ్ ఈ టీజర్‌ను నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లింది.

ఈ టీజర్‌తో ఒక్కసారిగా విజయ్ దేవరకొండ ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలు క్రియేట్ చేశాడు. అతని లుక్, అతని పాత్రను ఇంట్రడ్యూస్ చేసిన విధానం ఈ సినిమాపై నెక్స్ట్ లెవెల్ హైప్ క్రియేట్ చేశాయి. అనిరుధ్ రవిచందర్ మరోసారి తనదైన మ్యూజిక్‌తో ఈ టీజర్‌ను మలిచిన తీరు ఆకట్టుకుంటుంది. ఇక ఈ సినిమాను దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తనదైన మార్క్ టేకింగ్‌తో తెరకెక్కించాడు. మొత్తానికి 'కింగ్‌డమ్' టీజర్‌తో ఈ సినిమా ఎలాంటి విధ్వంసం సృష్టించబోతుందో శాంపిల్ చూపెట్టారు అని చెప్పాలి. ఈ ప్రెస్టీజియస్ నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తుండగా మే 30న ప్రపంచవ్యాప్తంగా భారీ రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు.

